www.vaarthavedhikasurya.com
PRGI.NO:- TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

| యాదాద్రి భువనగిరి YADADRI BHUVANAGIRI | సంపుటి: 2 VOLUME : 2 | సంచిక: 11 ISSUE : 11 | ఆదివారం, 31 మే, 2026 SUNDAY, MAY 31, 2026 | ఎడిటర్: పోలోజు శ్రీనివాసచారి EDITOR : POLOJU SRINIVASA CHARY | పేజీలు: 8 PAGES : 8 | వెల: 5-00 RS : 5-00 |
|---|---|---|---|---|---|---|



ముష్కిన్ చెరువుకు విముక్తి 2
• హైడ్రా మరో భారీ ఆపరేషన్

## మోటర్లకు మీటర్లు పెడితే
# ఎన్నికల్లో పోటీచేయను




"తెలంగాణలో రాజకీయ లబ్ధి కోసం ప్రతిపక్షాలు వివాదాలను, సెంటిమెంట్‌ను రెచ్చగొడుతున్నాయి. నాకు అలాంటి రాజకీయాలు చేయడం ఇష్టం లేదు.. నా దృష్టి అంతా కేవలం 'రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం'పైనే ఉంటుంది. గతంలో ఖమ్మంలో దివంగత ముఖ్యమంత్రి నందమూరి తారక రామరావు (ఎన్టీఆర్) విగ్రహాన్ని అప్పటి బీఆర్ఎస్ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఏర్పాటు చేశారు. అలాగే హైదరాబాద్‌లో కమ్మ సంఘానికి కేసీఆర్ ప్రభుత్వం పది ఎకరాల విలువైన స్థలాన్ని కేటాయించలేదా? తెలుగు ప్రజల హృదయాల్లో చెరపలేని ముద్ర వేసిన ఎన్టీఆర్ వంటి మహానుభావులను కేవలం ఒక కులానికో, ప్రాంతానికో ముడిపెట్టి మాట్లాడటం బుద్ధిలేనితనమే అవుతుంది." - ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి

### ఉచిత విద్యుత్ ఆపేసినా రాజకీయాల నుంచి తప్పుకుంటా

- లేకుంటే బిఆర్ఎస్ రాజకీయాల నుంచి తప్పుకుంటుందా?
- రైతుల ముసుగులో లబ్ధికి కెసిఆర్ రాజకీయ ఎత్తుగడలు
- ధాన్యం కొరుగోళ్లలో కేంద్రం తీరు దుర్మార్గం
- కొనకపోతే బిజెపి ఎంపిల ఇళ్లముందు ధాన్యం పోస్తాం
- హరీష్ రావు భవిష్యత్తు ఆయన చేతుల్లోనే లేదు
- మహేశ్ గౌడ్‌ది నాది విన్నింగ్ కాంబినేషన్
- మీడియా చిట్‌చాట్‌లో సిఎం రేవంత్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే30:

తెలంగాణలో వ్యవసాయానికి 24 గంటల ఉచిత విద్యుత్ నిలిపివేసినా, మోటార్లకు విటర్లు పెట్టినా తాము ఎన్నికల్లో పోటీ చేయబోమని, ఈ సవాల్‌కు బీఆరఎస్ సిద్ధమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రశ్నించారు. శనివారం ఆయన విడియాతో చిట్ చాట్ చేస్తూ.. రాజకీయ లబ్ది కోసమే కేసీఆర్ రైతుల ముసుగులో లైఫ్ లైన్ కోసం ప్రయత్నిస్తున్నారని విమర్శించారు. దేశంలోనే తొలిసారిగా రైతుల కోసం ప్రత్యేకంగా 'రైతు డిస్కం' ఏర్పాటు చేశామని, దీనివల్ల ప్రభుత్వానికి తక్కువ ధరకే విద్యుత్ కొనుగోలు చేసే వెసులుబాటుతో పాటు జవాబుదారీతనం పెరుగుతుందని స్పష్టం చేశారు. భారత రాష్ట్ర సమితికి సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. మోటార్లకు విటర్లు పెడితే, రైతులకు ఉచిత విద్యుత్ నిలిపివేస్తే.. తాము ఎన్నికల్లో పోటీ చేయబోమన్నారు. తాము ఉచిత విద్యుత్ కొనసాగిస్తే.. బీఆరఎస్ ఎన్నికలకు దూరంగా ఉంటుందా అని సిఎం రేవంత్ సవాల్ విసిరారు. రైతుల ముసుగులో కేసీఆర్ రాజకీయ లబ్దికి యత్నిస్తున్నారని ఆరోపించారు. అన్నదాతలకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించేందుకే రైతు డిస్కం ఏర్పాటు చేస్తున్నాం. ఉచితంగా అందిస్తున్న విద్యుత్ వినియోగాన్ని దీనికి కనెక్ట్ చేస్తున్నాం. రైతు డిస్కంతో జవాబుదారీతనం పెరుగుతుందన్నారు. వ్యవసాయ మోటర్లకు విటర్లు పెట్టాలని ప్రధాని మోడీ ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇది చెప్పకున్నా బిఆరఎస్ తన రాజకీయ లబ్ది కోసం పదేపదే దీనిని వాడుకుందని ఆరోపించారు. ఎపిలో కూడా జగన్ స్మార్ట్ విటర్లు పెడతానని ఎప్పుడూ చెప్పలేదన్నారు. ఇకపోతే మేం ఏడాదికి రూ.70 వేల కోట్లు అప్పు చేస్తే.. రూ.95 వేల కోట్ల అప్పు తీరుస్తున్నాం. మేం తీరుస్తున్న అప్పుల గురించి హరీశ్‌రావు చెప్పడం లేదు. రూ.54 వేల కోట్లు అప్పులు తీసుకుంటామని ముందే చెప్పాం. ఎఫఆర్‌బీఎం పరిధి దాటి అప్పులు చేయడానికి అనుమతి లేదన్నారు. కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం మద్దతు ధర ప్రకటించి వదిలేసిందే తప్ప ఒక్క గింజ కూడా కొనడం లేదని మండిపడ్డారు. రాష్ట్రంలో వరి, జొన్న, మొక్కజొన్న పంటలను తమ ప్రభుత్వమే పూర్తి స్థాయిలో కొనుగోలు చేస్తోందని, ఇప్పటివరకు 62 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని సేకరించామని సీఎం రేవంత్ రెడ్డి వెల్లడించారు. తడిచిన ధాన్యానికి సైతం మద్దతు ధర కల్పిస్తున్నామని, సన్న వడ్లకు బోనస్ ఇస్తామని భరోసా ఇచ్చారు. బీజేపీ నేతలు ఢిల్లీకి బస్సులు వేసుకుని వెళ్లి ధాన్యం కొనుగోలుకు ఒత్తిడి తేవలన్నారు. లేకుంటే తాము వారి ఇళ్ల ముందుకే ట్రాక్టర్లతో వడ్లు తెచ్చి పోస్తామని ఆయన హెచ్చరించారు. అంతర్రాష్ట్ర జల వివాదాలపై ప్రధాని మోదీ మాటలు చెబుతున్నా, తుమ్మిడి హట్టి కోసం మహారాష్ట్ర సీఎం అపాయింట్‌మెంట్ ఇవ్వడం మిగతా 2లో..

## పట్టణ పేదలకు పెద్దన్న
# రేవంత్‌రెడ్డి కానుక

- తొలి విడతగా లక్ష, మలి విడత మరో లక్ష ఇళ్ల నిర్మాణం
- ఏడాదిలోగా లక్ష ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ప్రణాళిక
- పేదవాని గుమ్మం వద్దకు ప్రజా ప్రభుత్వ పథకాలు
- ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలకు శంకుస్థాపన
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే30:

పట్టణ పేదల జీవనోపాధికి ఇబ్బంది లేకుండా వారు నివసించే ప్రాంతాల పరిధిలోనే అధునాతనమైన ఇందిరమ్మ ఇళ్లను కట్టి ఇస్తామని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీఇచ్చారు. త్వరలో క్యూర్ పరిధిలో తొలివిడతగా మంజూరు చేసిన లక్ష ఇళ్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల విదుగా శంకుస్థాపన చేయడమేగాక ఏడాది తిరిగిలోగా వాటి నిర్మాణాలు పూర్తయ్యేలా చర్యలు చేపడతామని స్పష్టం చేశారు. మిగతా 2లో..



### ఏసీబీకి చిక్కిన సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్

2 లో..

- ఓ కేసులో కుటుంబ సభ్యుల పేర్లు రాయకుండా ఉండేందుకు రూ.9లక్షలు డిమాండ్
- తొలుత రూ.5 లక్షలు ఇచ్చిన బాధితుడు
- రూ.4లక్షల కోసం వేధింపులు..



## తెలంగాణ ఉద్యమకారులకు
# తగిన గుర్తింపు

- జూన్ 4న అఖిలపక్ష భేటీ జరపాలని నిర్ణయం
- కేశవరావు కమిటీ తొలి భేటీ

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే30:

తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం నియమించిన కమిటీ శనివారం డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలో ఛైర్మన్ డా.కె.కేశవరావు అధ్యక్షతన సమావేశం అయ్యింది. కమిటీ సభ్యులు రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్ అద్దంకి దయాకర్, ఎమ్మెల్సీ ప్రొఫెసర్ ఎం. కోదండరామ్, మాజీ ఎమ్మెల్సీ ఎస్. రాములు నాయక్, మోతే శోభన్ రెడ్డి లు సంబంధిత ఉన్నతాధికారులతో జరిపిన ఈ సమావేశంలో విధి విధానాలు, ఉద్యమకారుల సమాచార సేకరణ తదితర అంశాలపై చర్చించారు. తెలంగాణ ఉద్యమకారుల గుర్తింపు, గౌరవం కోసం ప్రభుత్వం ఈ నెల 15వ తేదీన జివో .679 జారీ చేసింది. ప్రభుత్వ ఉత్తర్వుల మిగతా 2లో..



### మమతా మేనల్లుడిపై దాడి

2 లో..

- కోడిగుడ్లు, చెప్పులు విసిరిన స్థానికులు
- ఇదంతా బిజెపి పన్నాగమన్న అభిషేక్ బెనర్జీ
- పాలకులే హంతకులుగా మారుతున్నారు : మమతా బెనర్జీ

# 3న డికె పట్టాభిషేకం!



- కర్ణాటక కొత్త ముఖ్యమంత్రిగా శివకుమార్
- కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) నేతగా శివకుమార్ ఏకగ్రీవం
- ప్రతిపాదించిన సిద్ధరామయ్య
- నాయకత్వ మార్పు సజావుగా జరిగిందన్న కెసి వేణుగోపాల్

బెంగళూరు, మే30: కర్ణాటక కాంగ్రెస్ లెజిస్లేచర్ పార్టీ (సీఎల్పీ) నేతగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డికె శివకుమార్‌ను ఎమ్మెల్యేలు శనివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దీంతో డికె తదుపరి సీఎంగా బాధ్యతలు చేపట్టేందుకు మార్గం సుగమమైంది. సీఎల్పీ భేటీ అనంతరం సిద్దరామయ్య, మిగతా 2లో..



## మోసపు హామీలతో
# గద్దెనెక్కి దగా

- కాంగ్రెస్ పాలనలో రైతులు మోసపోయారు
- బిజెపి ప్రజల్లోకి వెళితే తప్ప ప్రభుత్వం మేల్కోలేదు
- కేంద్రాన్ని విమర్శించడం తప్ప చేసిందేమీ లేదు
- మీడియా సమావేశంలో మండిపడ్డ కేంద్రమంత్రి కిషన్ రెడ్డి

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే30:

మార్పు పేరుతో దొంగ మాటలు చెప్పి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని.. తెలంగాణ రైతాంగం పట్ల నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా వ్యవహరిస్తుందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. శనివారం ఏర్పాటు చేసిన విడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేని విధంగా దళారులు, ప్రభుత్వం, రైస్ మిల్లర్ల చేతిలో రైతులు విలవిల్లాడుతున్నారని తెలిపారు. ఈ ప్రభుత్వం చేతకాని తనం వల్ల రైతులు ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు. మంత్రులు ఏసీ రూముల్లో గడిపారని.. తమ ఎంపీలు, ఎమ్మెల్యేలు రైతుల దగ్గరికి వెళ్ళే వరకు మేలుకోలేదన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానం గతంలో ఎలా ఉండేదో ఇప్పుడు అలానే ఉందని విమర్శించారు. రైతుల దగ్గర నుంచి కేంద్రం నేరుగా కొనదు.. వి దద్దమ్మ తనం కేంద్రం విద మోపుతున్నారని మండిపడ్డారు. దొడ్డు బియ్యం పండించే రైతుల పరిస్థితి ఏందని ప్రశ్నించారు. బీఆరఎస్, కాంగ్రెస్ రైతులతో ఆడుకుంటున్నాయని.. ఈ ప్రభుత్వానికి కాంట్రాక్టులు, కవిషన్లు, భూ దందాల విద ఉన్న దృష్టి రైతుల విద లేదని విమర్శించారు. ఆ మంత్రి ఎంత ఈ మంత్రి ఎంత కవిషన్ తీసుకున్నారు.. నేనెంత తీసుకోవాలని చర్చిస్తున్నారని తీవ్ర ఆరోపణలు చేశారు. దేశవ్యాప్తంగా విపరీతంగా ధాన్యం ఉత్పత్తి జరిగిందని.. ఎక్కడ గోదాంలు ఖాళీగా లేవని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి తెలిపారు. 'విదేశాలకు సప్లై చేయాలి అంటే ఫెస్టిసైడ్ వాడ కూడదు. క్షేత్ర స్థాయిలో ఆర్గానిక్ ఫార్మింగ్‌పై అవగాహన కల్పిస్తుందా? రైతుల ఉసురు తీసుకుంటుంది ఈ ప్రభుత్వం. ఆంధ్రప్రదేశ్‌లో ఈ సమస్య ఎందుకు లేదు. 6 నెలల ముందు గన్ని బస్తాలు తెచ్చుకుంటే ఏమయ్యింది. ఇక్కడ

సంపుటి: 2 సంచిక: 11 వార్త వేదిక సూర్య ఆదివారం, 31 మే, 2026

## మోటర్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీచేయను

(మొదటి పేజీ తరువాయి)

లేదని ఆక్షేపించారు. కేంద్రంలోని భాజపా సర్కారు వడ్లు సరిగ్గా కొనుగోలు చేయడం లేదు. రాష్ట్రంలో 32 శాతం ధాన్యం మాత్రమే కొంటోంది. ధ్యాన్యం కొనకపోతే భాజపా నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తాం. అంతర్రాష్ట్ర జలవివాదాలను సహకార ధోరణితో పరిష్కరించుకోవాలని ప్రధాని మోదీ చెబుతున్నారు. ప్రాణహిత ప్రాజెక్టుపై మహారాష్ట్ర సీఎంతో చర్చలకు ప్రయత్నిస్తున్నాం. ఆయన ఎందుకు అపాయింట్‌మెంట్ ఇవ్వడం లేదన్నారు. హరీష్ రావు ఇదులకుంట చెరువు అక్రమాలపై ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. ఎన్టీఆర్ విగ్రహం చుట్టూ ప్రాంతీయ, కుల వివాదాలు చేయడం బుద్ధిలేనితనమని, తన దృష్టి అంతా అభివృద్ధి పైనే ఉందని రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. కేసీఆర్ విద ఒట్టేసి.. బీఆరఎస్‌లోనే ఉంటానని హరీశ్‌రావు చెప్పాలన్నారు. గతంలోనూ హరీశ్‌రావు.. వైఎస్సార్ దగ్గరికి వెళ్లారు. ఆయన ఎవరెవరితో మాట్లాడుతున్నారో నాకు తెలుసు.. కానీ చెప్పను. ఇటీవల పార్టీ విటింగ్ వదిలేసి ఆయన దిల్లీకి ఎందుకు వెళ్లారు? భాజపా, బీఆరఎస్‌లు కలిసి పోటీ చేస్తాయనడంలో అనుమానమే లేదు. సీబీఎసఈలో జవాబపత్రాలు తారుమారు చేసిన గ్లోబరీనా.. కేటీఆర్ బినావి సంస్థ. గ్లోబరీనా సంస్థ కేటీఆర్ బినావిదేనని ఆరోపించిన సీఎం అదే ఇప్పుడు పేరు మార్చుకుందన్నారు. 2034 వరకు రాష్ట్ర రాజకీయాల్లోనే ఉంటాను. పీసీసీ చీఫ్ మహేశ్‌కుమార్ గౌడ్, నాది విజయవంతమైన కాంబి నేషన్. మేం అన్ని ఎన్నికలు గెలిచాం. భవిష్యత్తులోనూ విజయం సాధిస్తాం. కేంద్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ఆయనకు మంచి పదవి రావొచ్చు. జీహెచఎంసీ ఎన్నికలకు ఇప్పుడే తొందర లేదు. ఎన్టీఆర్‌ను కులం, ప్రాంతంతో పోల్చడం బుద్ధిలేనితనం. పొట్టి శ్రీరాములు వర్సిటీకి సురవరం పేరు పెట్టిందే నేను. వివాదాలు, సెంటిమెంట్‌తో రాజకీయాలు చేయాలని అనుకోవడం లేదని సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు.

## పట్టణ పేదలకు పెద్దన్న రేవంత్‌రెడ్డి కానుక

(మొదటి పేజీ తరువాయి)

శనివారం నాడు బంజారాహిల్స్‌లో నిర్మించబోయే ఇంటిగ్రేటెడ్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల సముదాయానికి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహచర మంత్రులు పొన్నం ప్రభాకర్, మహ్మద్ అజారుద్దీన్‌లతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సభలో ముఖ్యఅతిధిగా పాల్గొన్న మంత్రి పొంగులేటి మాట్లాడారు. గత బిఆరఎస్ ప్రభుత్వం వలే ప్రజలు ఒకచోట ఇళ్లు 30‘40 కిలోమీటర్ల అవతల ఉండేలా చేయబోమని, ప్రతి నియో జకవర్గాన్ని ఒక యనిట్‌గా తీసుకొని ఏ నియోజకవర్గ ప్రజలకు ఆ నియోజకవర్గంలోనే ఇళ్లు నిర్మిస్తామని ఇది పేదలకు పెద్దన్న, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కానుకగా అందిస్తామని అన్నారు. రాష్ట్రంలో పేదవాని గుమ్మం వద్దకే ప్రజా ప్రభుత్వ పథకాలు చేరేలా కృషి చేస్తున్నామన్నారు. స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ , సర్వే తదితర శాఖలు ఒకే చోట అందుబాటులోకి తెచ్చేలా ఈ సవికృత భవనాల నిర్మాణం చేపడుతున్నామని వివరించారు. తమ ప్రభుత్వం తీసుకువచ్చిన సంస్కరణలలో భాగంగా మదు కార్పొరేషన్ల పరిధిలోని 13 సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలను ప్రైవేటు రంగానికి ధీటుగా కార్పొరేట్ తరహాలో అందుబాటులోకి తీసుకువస్తున్నామని చెప్పారు. అంతేగాక ప్రభుత్వానిపై ఈ నిధుల భారం పడకుండా రియల్ ఎస్టేట్ నిర్మాణరంగంలో ప్రసిద్ధమైన సంస్థలకు నిర్మించే బాధ్యత అప్పగిస్తున్నామన్నారు. మరి కొద్ది నెలల్లో ఇక్కడ ఫినిక్స్ సంస్థ 30వేల చదరపు అడుగుల్లో ఈ భవనాన్ని పూర్తి చేసి ఇస్తుందని వెల్లడించారు. బంజారాహిల్స్ సవికృత భవనంలో ఎస్.ఆర్. నగర్, బంజారాహిల్స్, గోల్కొండ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసు లు, డిఐజి కార్యాలయం, రిజిస్ట్రార్ ఆఫ్ చిట్స్ ‘ గోల్కొండ కార్యాలయాలు వస్తాయని వీటివలన ఈ ప్రాంత ప్రజలకు మరిన్ని ఉద్యోగ, వ్యాపార సౌకర్యాలు కలుగుతాయన్నారు. వందలాది సంవత్సరాలుగా ఈ ప్రాంతంలో నమాజ్‌చేసుకుంటున్న ముస్లిం సోదరులకు ఏటా రెండు సార్లు నమాజు కార్యక్రమం నిర్వహించు కునేలా అధికారులను ఆదేశించామని ప్రకటించారు. కార్యక్రమా నికి స్థానిక ఎమ్మెల్యే దానం నాగేందర్ అధ్యక్షత వహించగా ఎంపీ అనీల్ యాదవ్, ఎమ్మెల్సీ అద్దంకి దయాకర్, ఎమ్మెల్యే నవీన్ యాదవ్, స్టాంప్స్ / రిజిస్ట్రేషన్ ప్రత్యేక కార్యదర్శి రాజీవ్ గాంధీ హనుమంతు తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ ఉద్యమకారులకు తగిన గుర్తింపు

(మొదటి పేజీ తరువాయి)

మేరకు కమిటీ సచివాలయంలో మొదటి సారి నేడు సమావేశమైంది. జూన్ 4వ తేదీన అన్ని పార్టీల ప్రతినిధులతో అఖిలపక్ష సమావేశం నిర్వహించి తగు సూచనలు, సలహాలు స్వీకరించాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనాడు ఉద్యమంలో ప్రత్యక్షంగా, పరోక్షంగా పాల్గొన్న వారందరిని గుర్తించి ప్రభుత్వం సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని కమిటీ చైర్మన్ డా. కె. కేశవరావు తెలిపారు. అమరవీరుల కుటుంబాలు, తెలంగాణ ఉద్యమం తొలి, మలి దశ లలో క్షేత్రస్థాయిలో ఉద్యమంలో పాల్గొన్న వారి వివరాలు సేకరించి పారదర్శకంగా అర్హుల జాబితా తయారీకి తగు కార్యాచరణ రూపొందించాలని అధికారులను కమిటీ ఆదేశించింది. ఉద్యమకారుల గుర్తింపు ప్రమాణాలు, జైలు శిక్షలు అనుభవించిన వారు, పలు పోలీస్ కేసుల నమోదు, ఉద్యమంలో పాల్గొన్న మేధావులు, కళాకారులు, రచయితలు, ఉద్యోగులు, జర్నలిస్టులు, అడ్వకేట్ లు, విద్యార్థులు, ఆర్.టి.సి కార్మికులు, సింగరేణి కార్మికులు, వారందరిని గుర్తించి, సముచితంగా గౌరవించాలన్నది ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి తెలంగాణ ఉద్యమకారులను గుర్తించడం, అలాగే వారి సేవలు, త్యాగాలకు తగిన గౌరవం కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఈ కమిటీని ఏర్పాటు చేసిందని ఆయన తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో విశేష కృషి చేసిన ఉద్యమకారులకు ప్రభుత్వం తరఫున తగిన గౌరవం, గుర్తింపు అందేలా సిఫార్సులు చేయాలని కమిటీ నిర్ణయించింది. తెలంగాణ ప్రజల ఆకాంక్షల మేరకు ప్రజా ప్రభుత్వం పనిచేస్తున్నదని, సమాచార సేకరణలో ఎటువంటి విమర్శలకు తావు లేకుండా ఉద్యమంలో పాల్గొన్న వారందరిని గుర్తించి సముచితంగా గౌరవించాలని ప్రభుత్వ లక్ష్యమని మంత్రి తెలిపారు. ఈ సమావేశంలో రెవెన్యూ శాఖ కార్యదర్శి లోకేష్ కుమార్, ఆర్థిక శాఖ ప్రత్యేక కార్యదర్శి సిక్తా పట్నాయక్, హోం శాఖ ముఖ్యకార్యదర్శి శిఖా గోయల్, జి.ఎ.డి కార్యదర్శి రఘునందన్ రావు, జి.ఎ.డి ప్రోటోకాల్ డైరెక్టర్ హరీష్, సాంస్కృతిక శాఖ డైరెక్టర్ నర్సింహా రెడ్డి, న్యాయ శాఖ కార్యదర్శి పాపి రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ముష్కిన్ చెరువుకు విముక్తి

- హైడ్రా మరో భారీ అపరేషన్
- రూ.5,500 కోట్ల విలువైన భూమిని కాపాడిన హైడ్రా

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)-మే30:



హైడ్రా మరో భారీ అపరేషన్ చేపట్టింది. కబ్జాకు గురైన చెరువును పరిరక్షించింది. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పుప్పాలగూడ‘నార్సింగి గ్రామా ల పరిధిలో హైడ్రా భారీ ఆపరేషన్ చేపట్టింది. ముష్కిన్ చెరువు అభివృద్ధి పేరుతో చేస్తున్న కబ్జాలకు చెక్ పెట్టింది. చెరువులో.. రూ.5,500 కోట్ల విలువైన కబ్జాలను తొలగించి భూమి చుట్టూ ఫెన్సింగ్ వేస్తోంది. హెచఎండీఏ లెక్కల ప్రకారం చెరువు 52.20 ఎకరాల పరిధిలో ఉండగా.. చెరువు మధ్యలోంచి కట్ట నిర్మించి 34.21 ఎకరాలు కబ్జా చేసే ప్రయత్నం జరిగిందని హైడ్రా పేర్కొంది. సీఎసఆర్ నిధులతో చెరువు అభివృద్ధి పనులు చేపట్టిన నిర్మాణ సంస్థ.. అభివృద్ధి మాటున కబ్జాకు ప్రయత్నించింది. గ్రామ రికార్డుల ప్రకారం చెరువు పరిధి 59.11 ఎకరాలు కాగా.. ఇందులో ప్రభుత్వ శిఖం 20.23 ఎకరాలు, మిగతా అంతా పట్టాభూమి. అక్కడ ఎలాంటి నిర్మాణపనులు చేపట్టరాదనే నిబంధల్ని ఉల్లంఘించిన రియల్టర్లు.. పేదల పేరుతో గుడిసెలు వేసి కొట్టేయాలని ప్రయత్నించారు. ఖాళీ చేయాలని రెండు నెలల సమయం ఇచ్చిన హైడ్రా .. హద్దులు నిర్ధారించి ఫెన్సింగ్ వేస్తోంది. చెరువు మధ్యలో వేసిన కట్టను తొలగించింది.

## మోసపు హామీలతో గద్దెనెక్కి దగా

(మొదటి పేజీ తరువాయి)

పండే సన్న బియ్యాన్ని ఇతర రాష్ట్రాలకు సప్లై చేస్తున్నారు. ఎక్కువ ధరకు అమ్ముతున్నారు. తక్కువ ధరకు ఇతర రాష్ట్రాల నుంచి తెచ్చి ఇక్కడ నాశి రకం సన్న బియ్యాన్ని పేద ప్రజలకి అందిస్తున్నారు. పేదలను, రైతులను మోసం చేస్తున్నారు. అందరికీ కేంద్రాన్ని విమర్శించడం అలవాటు అయింది. ఇతర రాష్ట్రాల కన్నా ఎక్కువ ధాన్యాన్ని తెలంగాణ నుంచి కేంద్రం తీసుకుంది. ఈ ప్రభుత్వం రైతులను రెచ్చగొట్టి పబ్బం గడుపుకోవాలని అనుకుంటుంది. ఆర్గానిక్ వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని ప్రధాని పదేపదే చెపుతున్నారు. ధాన్యం సేకరణపై కేంద్రం గతంలో 9 సార్లు పొడిగింపు ఇచ్చింది. ఎప్పుడూ ఇచ్చిన టార్గెట్ పూర్తి చేయలేదు. రైస్ మిల్లర్లతో కుమ్మక్కు అయ్యారు. గతంలో బీరవస్ అదే పని చేసింది. కేంద్రం ఇప్పటి వరకు ఇచ్చిన కోటను పూర్తి చేయలేదు. 52.24 లక్షల మెట్రిక్ టన్నులు కేంద్రంతో ఒప్పందం జరిగింది. ఇప్పటి వరకు 51 లక్షల మెట్రిక్ టన్నులు మాత్రమే రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి వివరించారు.

## కాంట్రాక్టర్ల ధర్నాకు బిఆర్ఎస్ మద్దతు

- వారి సమస్యలు వెంటనే పరిష్కరించాలన్న కెటిఆర్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య)- మే30:

హైదరాబాద్ నగరంలో జరిగిన ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కాంట్రాక్టర్స్ అసోసియేషన్ నిర్వహించిన ధర్నాకు బీఆరఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేస్తూ.. కాంట్రాక్టర్ల సమస్యలు, హామీల అమలు తీరుపై ప్రశ్నలు లేవనెత్తారు. ప్రజలకు న్యాయం చేయడంలో ప్రభుత్వం విఫలమవుతోందని విమర్శించారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ..’కేసీఆర్ హయాంలో అధికారులకు స్వేచ్ఛనిచ్చి పని చేయమని చెప్పారు. ఒక్కో విద్యార్థి విద ప్రత్యేక దృష్టి పెట్టి తొమ్మిదిన్నర ఏళ్ళు చదివించారు. కాంగ్రెస్ అధికారంలోకి రాకముందు ఎన్నో హామీలు ఇచ్చారు. రేవంత్.. పేమెంట్ కోటాలో సీఎం పదవి తెచ్చుకున్నాడు. మదు నెలల్లో పిల్లలు పుడతారా అని సీఎం అంటున్నాడు. మదు నెలల్లో పిల్లలు పుట్టరని తెలుసు.. 30నెలల్లో కూడా పిల్లలు పుట్టకుంటే ఏమంటారు? కాంట్రాక్టులన్నీ సీఎం బామ్మర్దికి, మంత్రి పొంగులేటి కొడుకుకు వస్తున్నాయి. ముఖం బాగాలేక అద్దం పగుల కొట్టినట్లు ఉంది పరిస్థితి . కేసీఆర్ అప్పుల పాలు చేశారు అంటున్నాడు. కేసీఆర్ అప్పు చేసి ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశారు. ఢిల్లీకి పోదాం.. జీవో నెంబర్ 17 రద్దు అయ్యేవరకు పోరాడుదాం. అధికారం ఎవరికీ శాశ్వతం కాదు. సెక్యూరిటీ లేకుండా రోడ్డు విదకు రండి.. వికు పరిస్థితి తెలుస్తుంది. మళ్ళీ 2028లో బీఆరఎస్ ప్రభుత్వం వస్తుంది’ అని కేటీఆర్ అన్నారు.

# విజయవాడ హైవేపై బస్సు దగ్ధం

- తృటిలో తప్పిన పెద్ద ప్రమాదం
- బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితం

నల్లగొండ, (వార్త వేదిక సూర్య)-మే30:

హైదరాబాద్‘విజయవాడ హైవేపై మరో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.. నల్లగొండ జిల్లా చిట్యాల మండలం పెద్దకాపర్తి సవిపంలో శనివారం తెల్లవారుజామున ఒక ప్రైవేట్ ట్రావెల్స్ బస్సు అగ్నికి ఆహుతైంది. హైదరాబాద్ నుంచి విజయవాడకు వెళ్తున్న రెయిన్‌బో ట్రావెల్స్‌కు చెందిన బస్సులో మంటలు చెలరేగగా.. ప్రమాద సమయంలో 36 మంది ప్రయాణికులు బస్సులో ఉండగా.. అందరూ సురక్షితంగా బయటపడటంతో పెద్ద ప్రమాదం తప్పింది. ప్రయాణ మధ్యలో బస్సు ఇంజన్‌లో ఒక్కసారిగా మంటలు చెలరేగాయి. పరిస్థితిని వెంటనే గుర్తించిన డ్రైవర్ అప్రమత్తమై బస్సును రోడ్డుపక్కన నిలిపివేసి ప్రయాణికులను వెంటనే దిగిపోవాలని హెచ్చరించాడు. దీంతో ప్రయాణికులంతా సురక్షితంగా బయటకు వచ్చారు. అయితే కొద్దిసేపటికే మంటలు బస్సు అంతటా వ్యాపించి పూర్తిగా దగ్ధమైంది. స్థానికులు, అగ్నిమాపక సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. అప్పటికే బస్సు పూర్తిగా కాలిపోయింది. ఈ ఘటనలో ఎలాంటి ప్రాణనష్టం జరగకపోవడం ఊరట కలిగించింది. బస్సులో మంటలు చెలరేగడానికి గల కారణాలపై అధికారులు విచారణ చేపట్టారు.

# ఏసీబీకి చిక్కిన సైబర్ సెక్యూరిటీ ఇన్‌స్పెక్టర్

- ఓ కేసులో కుటుంబ సభ్యుల పేర్లు రాయకుండా ఉండేందుకు రూ.9లక్షలు డిమాండ్
- తొలుత రూ.5 లక్షలు ఇచ్చి బాధితుడు
- రూ.4లక్షల కోసం వేదింపులు..
- తట్టుకోలేక ఏసీబీని ఆశ్రయించిన బాధితుడు
- నగదు తీసుకుంటుండగా రెడ్‌హ్యాండెడ్‌గా పట్టివేత

హైదరాబాద్ ప్రతినిధి, (వార్త వేదిక సూర్య)-మే30:

సైబర్ నేరగాళ్ల ఆట కట్టించాల్సిన పోలీసే అడ్డంగా లంచం తీసుకుంటూ ఏసీబీ వలలో చిక్కాడు. తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బత్తుల మహేందర్ లంచం తీసుకుంటూ రెడ్ హ్యాండెడ్ పట్టుబడ్డాడు. ఒక సైబర్ మోసం కేసులో బాధితుడి కుటుంబ సభ్యులను ఇరికించకుండా ఉండాలంటే... ఏకంగా 9 లక్షల రూపాయలు లంచం ఇవ్వాలని ఇన్‌స్పెక్టర్ మహేందర్ డిమాండ్ చేశాడు. ఇందులో భాగంగా బాధితుడి నుంచి ఇప్పటికే ఐదు లక్షల రూపాయల నగదును గుట్టుచప్పుడు కాకుండా వసూలు చేశాడు. మిగిలిన 4 లక్షల రూపాయల కోసం బాధితుడిని మరోసారి బెదిరింపులకు గురిచేశాడు. దీనితో విసిగిపోయిన బాధితుడు ఏసీబీ అధికారులను ఆశ్రయించాడు. పక్కా ప్లాన్ ప్రకారం...శనివారం ఇన్‌స్పెక్టర్ మహేందర్ మిగిలిన 4 లక్షల రూపాయల లంచం డబ్బును తీసుకుంటుండగా, ఏసీబీ అధికారులు మెరుపు దాడి చేసి అతడిని రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఇన్‌స్పెక్టర్ అరెస్ట్ అనంతరం అతడి అధికారిక నివాసంలో ఏసీబీ అధికారులు విస్తృతంగా సోదాలు నిర్వహించారు. ఈ తనిఖీల్లో లెక్కల్లో చూపని 13 లక్షల రూపాయల భారీ నగదుతో పాటు, పెద్ద ఎత్తున బంగారు ఆభరణాలు, కీలకమైన ఆస్తి పత్రాలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. ఇన్‌స్పెక్టర్ మహేందర్ వెనకాల ఉన్న అక్రమ ఆస్తులపై ఏసీబి అధికారులు మరింత లోతైన విచారణను కొనసాగిస్తున్నారు. లంచం కేసులో అరెస్టయిన నిందితుడిని అధికారులు నాంపల్లిలోని ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరిచారు.

# 3న డీకే పట్టాభిషేకం!

(మొదటి పేజీ తరువాయి)

ఇతర సీనియర్ నేతలతో కలిసి డీకే శివకుమార్ గవర్నర్ థావర్‌చంద్ గెహ్లాట్‌ను లోక్‌భవన్‌లో కలిశారు. ప్రభుత్వ ఏర్పాటుకు ఆహ్వానించాలని కోరారు. రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణ స్వీకారం చేసేందుకు జూన్ 3వ తేదీన ముహూర్తం ఖరారు చేశారు. శనివారం సాయంత్రం విధానసౌధలో జరిగిన సమావేశంలో సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ పేరును పేరును ఆపద్ధర్మ సీఎంగా ఉన్న సిద్ధరామయ్య ప్రతిపాదించగా.. మరో సీనియర్ నేత పరమేశ్వర్ మద్దతు పలికారు. సీఎల్పీ నేతగా డీకే శివకుమార్ ఎన్నికైన అనంతరం విడియాతో ఆ వివరాలను కేసీ వేణుగోపాల్ పంచుకున్నారు. సీఎల్పీ నేతగా డీకే ఏకగ్రీవంగా ఎన్నికైనట్టు చెప్పారు. డీకే పేరును కాంగ్రెస్ అధిష్టానం సూచించగా, తొలుత సిద్ధరామయ్య, ఆ తర్వాత పరమేశ్వర ఆయన పేరును సీఎల్పీ సమావేశంలో ప్రతిపాదించారని, ఏకగ్రీవంగా దీనికి ఎమ్మెల్యేలు ఆమోదం తెలిపారని వివరించారు. ముఖ్యమంత్రి మార్పు కాంగ్రెస్ పార్టీకి సమస్య అవుతుందని అంతా భావించారనీ, అయితే తమదంతా ఒక కుటుంబమని, అంతా ఏకగ్రీవంగా ఈ ఎన్నికను ఆమోదించడం పార్టీకి గర్వకారణమని అన్నారు. 2028లోనూ నాయకులందరికీ సపోర్ట్‌తో కర్ణాటకలో కాంగ్రెస్ తిరిగి అదికారంలోకి వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్ అధిష్ఠానం ఆదేశాలతో సిద్ధరామయ్య ఈనెల 28న ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేసి డీకే శివకుమార్ సీఎం పగ్గాలు చేపట్టేందుకు మార్గం సుగమం చేశారు. ప్రత్యామ్నాయ ఏర్పాట్లు జరిగేంతవరకూ ఆపద్ధర్మ ముఖ్యమంత్రిగా కొనసాగాలని సిద్ధరామయ్యకు గవర్నర్ తావర్‌చంద్ గెహ్లాట్ సూచించారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వం మదేళ్ల పాలన పూర్తి చేసుకుంది. ఇదిలావుంటే అంతకుముందు కర్ణాటకలో నాయకత్వ మార్పు పక్రియలో కీలక పరిణామం చోటుచేసుకుంది. ఆ పార్టీ శాసనసభా పక్ష నేతగా డీకే శివకుమార్ ఎన్నికయ్యారు. శనివారం సాయంత్రం విధాన సౌధలో జరిగిన సీఎల్పీ సమావేశంలో ఆ పార్టీ ఎమ్మెల్యేలు డీకేను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. శివకుమార్ పేరును మాజీ సీఎం సిద్ధరామయ్య ప్రతిపాదించగా సీనియర్ నేత పరమేశ్వర బలపరిచినట్లు తెలిసింది. మరోవైపు జూన్ 3న నూతన ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్ ప్రమాణస్వీకారం చేయనున్నట్లు కర్ణాటక కాంగ్రెస్ ఇప్పటికే ప్రకటించింది. ఇందుకోసం బెంగళూరులోని లోక్‌భవన్ గ్లాస్ హౌస్‌లో ఏర్పాట్లు కూడా చేస్తున్నట్లు తెలిపింది. తాజాగా సీఎల్పీ నేతగా ఎన్నికైన డీకేఎస్.. గవర్నర్‌ను కలిసి ప్రభుత్వం ఏర్పాటుకు తనను ఆహ్వానించాలని కోరనున్నారు. పరిశీలకులుగా కెసి వేణుగోపాల్,జైరాం రమేశ్ హాజరయ్యారు.



## మమతా మేనల్లుడిపై దాడి

కోల్‌కతా, (వార్త వేదిక సూర్య) మే30:

మమతా బెనర్జీ మేనల్లుడు, తృణమల్ కాంగ్రెస్ ఎంపీ అభిషేక్ బెనర్జీపై దాడి జరిగింది. ఇటీవల అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితులను పరామర్శించేందుకు సోనార్‌పుర్ వెళ్లిన ఆయనపై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. అభిషేక్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ గో బ్యాక్ అంటూ దాడికి పాల్పడ్డారు. ఈ క్రమంలో అక్కడ ఉద్రిక్త వాతావరణం చోటుచేసుకుంది. దాడి జరుగుతున్న సమయంలో అభిషేక్ బెనర్జీ హెల్మెట్ ధరించగా.. భద్రతా సిబ్బంది ఆయనకు రక్షణగా నిలిచారు. అనంతరం చిరిగిన చొక్కాతో ఆ ప్రాంతం నుంచి వెళ్లిపోయారు. ఈ క్రమంలో మీడియాతో మాట్లాడుతూ.. ఈ ఘటనకు భాజపానే కారణమని ఆరోపించారు. ముందస్తు ప్రణాళిక ప్రకారమే దాడి చేశారని.. తనను చంపేందుకు ప్రయత్నించారని అన్నారు. దాడి సమయంలో పోలీసులు ఎక్కడా కనిపించలేదన్నారు. ఈ ఘటనపై న్యాయపోరాటం చేస్తానని తృణమల్ నేత పేర్కొన్నారు.

### పాలకులే హంతకులుగా మారుతున్నారు: మమతా బెనర్జీ

తృణమల్ కాంగ్రెస్ ఎంపీ, జాతీయ ప్రధాన కార్యదర్శి అభిషేక్ బెనర్జీపై దాడి జరగడంపై ఆ పార్టీ అధినేత్రి మమతా బెనర్జీ బీజేపీపై తీవ్ర విమర్శలు గుప్పించారు. ’పాలకులు హంతకులుగా మారుతున్నారు. బీజేపీకి ఇది సిగ్గుచేటు’ అంటూ సామాజిక మాధ్యమం ’ఎక్స’లో మండిపడ్డారు. ’అసెంబ్లీ ఎన్నికల సమయంలో చెలరేగిన హింసాత్మక ఘటనల్లో బాధితుడైన సంజు కర్మాకర్ కుటుంబాన్ని పరామర్శిస్తానని ఇచ్చిన మాటకు అభిషేక్ బెనర్జీ కట్టుబట్టారు. సోనార్‌పూర్ వెళ్లారు. బీజేపీ దన్నుతో కొందరు దుండగులు మా జాతీయ ప్రధాన కార్యదర్శిపై అమానుషంగా దాడి చేశారు. అయినప్పటికీ ఆయన బీజేపీ గూండాల దాడిలో నష్టపోయిన కుటుంబానికి అండగా నిలిచారు. కనికరంతో కూడిన రాజకీయాలకూ, విద్వేషంతో కూడిన రాజకీయాలకు ఉన్న తేడా ఇదే. సువేందు హయాంలో చోటుచేసుకుంటున్న బెదిరింపులు, హింస, ప్రతీకార రాజకీయాలు మరోసారి ఇవాళ బహిర్గతమయ్యాయి’ అని ఆ ట్వీట్‌లో మమత పేర్కొన్నారు. ఎన్నికల సమయంలో జరిగిన హింసాత్మక ఘటనల్లో భాదితులను పరామర్శించేందుకు సోనార్‌పూర్ వెళ్లిన అభిషేక్‌పై స్థానికులు రాళ్లు, కోడిగుడ్లు, చెప్పులు విసిరారు. కొందరు ఆయనపై చేయి చేసుకున్నారు. ’దొంగ’ అంటూ నినాదాలు చేస్తూ దాడికి దిగారు. ఆ సమయంలో హెల్మెట్ ధరించిన అభిషేక్‌కు భద్రతా సిబ్బంది రక్షణగా నిలిచారు. కాగా, ముందస్తు ప్రణాళిక ప్రకారమే తనపై దాడి జరిపారని, తనను చంపేందుకు ప్రయత్నించారని అభిషేక్ బెనర్జీ ఆరోపించారు. దాడి సమయంలో పోలీసులు ఎక్కడా కనిపించలేదన్నారు. తనపై జరిగిన దాడిపై న్యాయపోరాటం చేస్తానని తెలిపారు. ఘటన అనంతరం ఆయనను చికిత్స నిమిత్తం కోల్‌కతాలోని ఆపోలో ఆసుపత్రిలో చేరారు.



## బాల్క సుమన్ అరెస్ట్

హైదరాబాద్, (వార్త వేదిక సూర్య) మే30:

బీఆరఎస్ పార్టీ కీలక నేత బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్ట్ చేశారు. సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకున్నారు. బాల్క సుమన్‌ను నాంపల్లి కోర్టుకు తరలించారు. పోలీసులు అరెస్ట్ చేయడానికి ముందు బాల్క సుమన్ విడియాతో మాట్లాడుతూ.. ’నేను ఎక్కడికీ పారిపోలేదు. తెలంగాణ భవన్‌లోనే ఉన్నా. ప్రభుత్వాన్ని ప్రశ్నిస్తే జైలుకు పంపుతున్నారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నాపై 250కి పైగా కేసులు పెట్టారు. క్యాతనపల్లి ఎన్నిక సమయంలోనూ నన్ను జైల్లో పెట్టారు. ఇప్పుడు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం నన్ను టార్గెట్ చేసింది. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం. సింగరేణిలో వారసత్వ ఉద్యోగాలు ఇస్తామన్నారు. దానినే ప్రశ్నించా. మరోసారి నన్ను జైలుకు పంపాలని రేవంత్, వివేక్ ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. నన్ను జైలుకు పంపి పైశాచిక ఆనందం పొందాలని చూస్తున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న మోసాలను ప్రశ్నిస్తూనే ఉంటాం’ అని అన్నారు. బాల్క సుమన్‌పై పలు సెక్షన్ల కింద కేసు నమోదైంది. ఆనంద్ అనే వ్యక్తి బాల్క సుమన్‌పై నాంపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశాడు. బొగ్గు గని కార్మికుల సమావేశంలో బాల్క సుమన్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారంటూ ఫిర్యాదులో పేర్కొన్నాడు. ’సింగరేణిని తగలపెట్టండి. మిలిటెంట్ యాక్టివిటీ చేయాలి. ఆఫీస్‌లను తగలబెడదాం. నెల రోజులు జైలుకు పోయి వస్తాము’ అని బాల్క సుమన్ కామెంట్లు చేసినట్లు ఆనంద్ తెలిపాడు.



## శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

సికింద్రాబాద్, మే 30(వార్త వేదిక సూర్య)

మోండా మార్కెట్ డివిజన్ పరిధిలోని శ్రీ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కలు చెల్లించుకున్నారు. అనంతరం ఆలయంలో రాజశ్రీ కోష్కే, పారాయణ బృందం అధ్వర్యంలో నిర్వహించిన మల్లెపూలు, మామిడి పండ్ల పూజ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క అమ్మవారి ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు పాల్గొన్నారు.

## వేసవి సెలవుల పొడిగింపు కొరకు వినతి

నల్లగొండ బ్యూరో, మే 30 (వార్తా వేదిక సూర్య )



మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో అన్ని డిగ్రీ కళాశాలల వేసవి సెలవులను పొడిగించాలని ప్రభుత్వ కళాశాలల గెజిటెడ్ అధ్యాపకుల సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ డాక్టర్ ఎస్ రాజారామ్ శనివారం మహాత్మ గాంధీ యూనివర్సిటీ రిజిస్ట్రార్ కొప్పుల అంజిరెడ్డి ని కలిసి వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగా డాక్టర్ ఎస్ రాజారామ్ మాట్లాడుతూ, గతంలో మే ఒకటి నుంచి మే 31 వరకు వేసవి సెలవులను మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో అన్ని డిగ్రీ కళాశాలలకు ఇవ్వడం జరిగింది. కానీ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రగతి పాలనలో భాగంగా, ఈనెల 10 వ తారీఖు నుండి 17 వ తేదీ వరకు అన్ని డిగ్రీ కళాశాలలో వివిధ కార్యక్రమాలు అమలు చేయడం జరిగింది. కానీ జీవో ఎం ఎస్ నెంబర్ 15, తేదీ: 29-06-2019 ప్రకారం, ప్రభుత్వం ఒక విద్యా సంవత్సరంలో 12 వారాల సెలవులను అనుమతించిందని, అందులో 6 వారాల సెలవులను వేసవి కాలంలో ఉపయోగించుకోవాలని తెలియజేయడం జరిగింది. ఇటీవల తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన ప్రజా పాలనలో భాగంగా వారం రోజులపాటు అధ్యాపకులు పూర్తిస్థాయిలో పనిచేయడం వల్ల వేసవి సెలవులు తగ్గడం జరిగింది. అంతేకాకుండా ఇటీవల తెలంగాణలో పలుచోట్ల తీవ్ర ఉష్ణోగ్రతలు, వడగాలుల కారణంగా ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు బయటకు ప్రజలు సంచరించవద్దని వాతావరణ శాఖ వారు తెలియజేయడం జరిగింది. ఈ కారణాల వలన జూన్ 1 నుండి ప్రారంభం కావలసిన తరగతులను ఒక వారం రోజులపాటు పొడిగించాలని కోరారు. తెలంగాణలో అధిక ఉష్ణోగ్రతల కారణంగా ఇటీవల ప్రభుత్వం చేపట్టిన ప్రజాపాలనలో పనిచేసినందుకుగాను, మహాత్మా గాంధీ యూనివర్సిటీ పరిధిలో గల అన్ని డిగ్రీ కళాశాలలో మే జూన్ 11 నుంచి ప్రారంభించాల్సిందిగా విద్యార్థులు, అన్ని కళాశాలల అధ్యాపకులు కోరుతున్నారు.

# హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలి

### తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య
### రాష్ట్ర మహాసభకు బయలుదేరిన హమాలీలు



నల్లగొండ బ్యూరో, మే 30 (వార్తా వేదిక సూర్య )

సంఘటిత అసంఘటిత రంగాలలో ఎగుమతి దిగుమతులు చేస్తున్న హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని తెలంగాణ అల్ హమాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు లకపాక రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం జనగామ జిల్లా కేంద్రంలో జరుగుతున్న తెలంగాణ హామాలి వర్కర్స్ ఫెడరేషన్ రాష్ట్ర 4 వ మహాసభకు నల్గొండ దొడ్డి కొమరయ్య భవన్ నుండి వెళ్తున్న వాహనాలను జండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనిఫెస్టోలో హమాలీలకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేస్తామని ఇండ్లు లేని పేదలకు హమాలీ కాలనీలో నిర్మిస్తామని ప్రకటించి అధికారంలోకి వచ్చిన తర్వాత విస్మరించిందని ఆలోచించారు. హాక్కుల కోసం అడుగుతున్నా కార్మికులను నిర్బంధాలకు గురి చేస్తున్నారని అన్నారు. ప్రభుత్వంగ సంస్థలైన ఎస్బిఐ, బేవరిజస్, మార్కెట్ , ఎలక్ట్రిసిటీ స్టోర్ లలో పనిచేస్తున్న హమాలీల ను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని డిమాండ్ చేశారు. అసంఘటిత రంగాల్లో పనిచేస్తున్న హమాలీలకు ఈఎస్ఐ,పి ఎఫ్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పిస్తూ 50 సంవత్సరాలు నిండిన హమాలీలకు నెలకు 9000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ మహాసభలలో గత మూడు సంవత్సరాలుగా నిర్వహించిన కార్యక్రమాలను చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి అవుట రవీందర్, జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ ,గంజి రాజేష్ హమాలీ ఫెడరేషన్, నాయకులు కత్తుల యాదయ్య నేలగొందరాశి లింగయ్య, సుంకరబోయిన వెంకన్న , వనపర్తి సోములు, వెంబడి వెంకన్న, సుధాకర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు ఘనంగా 56వ ఆవిర్భావ దినోత్సవం వేడుకలు



### - కార్మిక హక్కుల పరిరక్షణకు పోరాటాలు మరింత ఉధృతం చేస్తాం : జాజాల రుద్ర కుమార్



రాజేంద్రనగర్, మే 30 ( వార్త వేదిక సూర్య ) :

సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ మండలం బుద్వేల్ ఫిల్టర్ బెడ్ చౌరస్తా వద్ద సిఐటియు ఆవిర్భావ సభతో పాటు జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సిఐటియు రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు బచ్చల స్వామి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు జాజాల రుద్ర కుమార్ ఎర్రజెండాను ఆవిష్కరించి సభను ఉద్దేశించి ప్రసంగించారు. 1970 మే 30న స్థాపించబడిన సిఐటియు, గత 56 ఏళ్లుగా కార్మిక వర్గ హక్కుల సాధన కోసం నిరంతరం పోరాడుతోందని పేర్కొన్నారు. ఎనిమిది గంటల పని దినం, కనీస వేతనాలు, బోనస్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి హక్కుల సాధనలో సిఐటియు కీలక పాత్ర పోషించిందన్నారు. ప్రస్తుతం పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజలు, కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేయాలని చూస్తున్న నాలుగు లేబర్ కోడ్లు కార్మికుల ఉద్యోగ భద్రతను దెబ్బతీసే విధంగా ఉన్నాయని విమర్శించారు. ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ చేయడం వల్ల లక్షలాది ఉద్యోగుల భవిష్యత్ ప్రమాదంలో పడుతోందన్నారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. భవన నిర్మాణ కార్మికులందరికీ ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేసి బీమా కార్డులు అందించాలని, పరిశ్రమల వారీగా కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. పెట్రోల్, డీజిల్‌ను జీఎస్టీ పరిధిలోకి తీసుకురావడం, కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్లను రద్దు చేయడం, రవాణా రంగ కార్మికులకు ఈఎస్ఐ, పీఎఫ్, పెన్షన్, ప్రమాద బీమా సౌకర్యాలు కల్పించడం కోసం సిఐటియు ఆధ్వర్యంలో పోరాటాలు కొనసాగుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల నాయకులు చంద్రశేఖర్, వెంకన్న, రాము, ఇజ్రాయిల్, జహంగీర్, రంగస్వామి, మొగిలి కృష్ణ, చింటూ నాయక్, నర్సింగ్ రావు, శ్రీరాములు తదితరులతో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.




## పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులకు ఘన సన్మానం : జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్లగొండ బ్యూరో, మే 30 (వార్తా వేదిక సూర్య )

నల్గొండ జిల్లా పోలీస్ కార్యాలయంలో పదవీ విరమణ పొందిన పోలీసు అధికారులు ఎస్.ఐ ఖలీలుద్దీన్ ఖాన్, ఏ.ఎస్.ఐ లు మట్టయ్య, రమేష్, యాదగిరి, శేఖర్ రెడ్డి ల రిటైర్మెంట్ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ పాల్గొని, రిటైర్ అవుతున్న అధికారులను ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ, పోలీసు శాఖలో సుదీర్ఘ కాలం పాటు క్రమశిక్షణతో, అంకితభావంతో సేవలు అందించిన అధికారుల కృషి వల్లే సమాజంలో శాంతి భద్రతలు పటిష్టంగా కొనసాగుతున్నాయని అన్నారు. ప్రజల రక్షణ కోసం కుటుంబాలకు దూరంగా ఉంటూ, పగలు రాత్రి తేడా లేకుండా సేవలు అందించి, పూర్తి ఆరోగ్యంతో పదవి విరమణ పొందడం ఎంతో గొప్ప విషయమని కొనియాడారు. పోలీసు ఉద్యోగం కేవలం ఒక విధి మాత్రమే కాకుండా ప్రజల పట్ల బాధ్యతతో కూడిన సేవ అని పేర్కొంటూ, రిటైర్మెంట్ అనేది ఉద్యోగానికి మాత్రమేనని, పోలీస్ కుటుంబంతో అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని తెలిపారు. ఎలాంటి ఆపద వచ్చినా జిల్లా పోలీస్ శాఖ ఎల్లప్పుడూ మీకు అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. రిటైర్ అవుతున్న అధికారులు తమ సేవా కాలంలో చూపిన నిబద్ధత యువ పోలీసు సిబ్బందికి ఆదర్శంగా నిలుస్తుందని ఎస్పీ పేర్కొన్నారు. రిటైర్మెంట్ అనంతరం కుటుంభం సభ్యులతో, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషంగా ఉండాలని ఆకాంక్షిచారు. అనంతరం రిటైర్ అయిన అధికారులకు జ్ఞాపికలు, శాలువాలు అందజేసి సత్కరించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ రమేష్,ఏ.ఓ శివ ప్రసాద్,ఎస్బి సీఐ ఆది రెడ్డి,ఆర్.ఐ సంతోష్, పోలీసు అధికారుల సంఘం అధ్యక్షులు జయ రాజు,పోలీస్ సిబ్బంది, రిటైర్ అవుతున్న అధికారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# కార్మికుల హక్కుల కోసం పోరాటాలే సీఐటీయూ అస్త్రం

### - నార్సింగిలో సీఐటీయూ 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు
### - జూన్ 3 ధర్నాను విజయవంతం చేయాలని కార్మికులకు పిలుపు



రాజేంద్రనగర్, మే 30 ( వార్త వేదిక సూర్య ) :

దేశ కార్మిక వర్గ హక్కుల పరిరక్షణకు అంకితమైన సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సీఐటీయూ) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని గండిపేట్ మండలం నార్సింగి జీహెచ్ఎంసీ పరిధిలోని మంచిరేవుల గ్రామంలో శనివారం ఉత్సాహభరితంగా నిర్వహించారు. సీఐటీయూ రంగారెడ్డి జిల్లా కమిటీ సభ్యుడు, జీహెచ్ఎంసీ నార్సింగి వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు మహిపాల్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఎర్రజెండా ఆవిష్కరణతో పాటు ఆవిర్భావ సభ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన సీఐటీయూ రంగారెడ్డి జిల్లా అధ్యక్షుడు జాజాల రుద్రకుమార్ మాట్లాడుతూ, 1970 మే 30న ఆవిర్భవించిన సీఐటీయూ గత 56 ఏళ్లుగా కార్మికుల హక్కుల సాధన కోసం నిరంతర పోరాటాలు చేస్తూ దేశవ్యాప్తంగా విశ్వసనీయ కార్మిక ఉద్యమంగా ఎదిగిందన్నారు. కార్మికులకు 8 గంటల పని దినం, కనీస వేతనాలు, బోనస్, పీఎఫ్, ఈఎస్ఐ, గ్రాట్యుటీ వంటి హక్కుల సాధనలో సీఐటీయూ కీలక పాత్ర పోషించిందని గుర్తు చేశారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల విధానాల వల్ల కార్మికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. పెట్రోల్, డీజిల్ ధరల పెరుగుదలతో సామాన్య ప్రజల జీవనం భారంగా మారిందని, నాలుగు లేబర్ కోడ్ల అమలు ద్వారా కార్మిక హక్కులను హరించే ప్రయత్నాలు జరుగుతున్నాయని విమర్శించారు. రైల్వేలు, ఎల్ఐసీ, బ్యాంకులు, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరణ పేరుతో కార్పొరేట్ శక్తులకు అప్పగిస్తున్నారని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డును ప్రైవేటు సంస్థలకు అప్పగించే ప్రయత్నాలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని డిమాండ్ చేశారు. పరిశ్రమల్లో కార్మిక చట్టాలను కచ్చితంగా అమలు చేయడంతో పాటు కార్మికులకు బీమా, సంక్షేమ పథకాలు అందుబాటులోకి తేవాలని కోరారు. జీహెచ్ఎంసీ పరిధిలో విలీనమైన మున్సిపల్ కార్మికులకు ఇప్పటికీ జీహెచ్ఎంసీ వేతనాలు అందడం లేదని, ఈఎస్ఐ, పీఎఫ్ పేరుతో కట్ చేస్తున్న నిధుల వివరాలు కార్మికులకు అందుబాటులో లేవని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులందరికీ నెలకు రూ. 26 వేల కనీస వేతనం అమలు చేయాలని డిమాండ్ చేశారు. నార్సింగి జీహెచ్ఎంసీ కార్యాలయం ముందు జూన్ 3న నిర్వహించనున్న ధర్నాను విజయవంతం చేసి కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ మండల నాయకులు వంశీ, ఎస్. జనార్దన్ రెడ్డి, ఎండీ హైమద్, రవి, పాపయ్య, నరసింహ, రఘు, శ్రీరాములు తదితరులతో పాటు వందలాది మంది కార్మికులు పాల్గొన్నారు.

## సిసి రోడ్ పనులను ప్రారంభించిన బిజెపి నాయకులు - కొంతం నరేష్

సికింద్రాబాద్, మే 30(వార్త వేదిక సూర్య)



ఈస్ట్ మారేడ్పల్లి గత ఎన్నో నెలల నుంచి వాహనదారులకు తీవ్ర ఇబ్బంది గురవుతున్న నేపథ్యంలో మోండా మార్కెట్ డివిజన్ బిజెపి నాయకులు కొంతం నరేష్ శనివారం బిజెపి పార్టీ శ్రేణులతో కలిసి సిసి రోడ్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయనా మాట్లాడుతూ... బిజెపి తోనే అభివృద్ధి పనులు సాధ్యమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం దినికి సహకరించిన మల్కాజిగిరి మున్సిపల్ కమిషనర్ వినయ్ కృష్ణ రెడ్డి, మల్కాజిగిరి జోనల్ కమిషనర్ గంగవర్, ట్రాఫిక్ ఎసిపి కి ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్ తదితరులున్నారు

సంపుటి : 2 సంచిక: 11 వార్త వేదిక సూర్య హైదరాబాద్ ఆదివారం, మే 31, 2026



# కార్మికుల భద్రతే కుటుంబానికి భరోసా

## - ఇన్సూరెన్స్ కార్డులు చేయించుకోండి: నర్రా గిరి

**రాజేంద్రనగర్, మే 30 (వార్త వేదిక సూర్య ) :**
కష్టపడి పనిచేసే ప్రతి భవన నిర్మాణ కార్మికుడు తన కుటుంబ భవిష్యత్తు కోసం తప్పనిసరిగా ఇన్సూరెన్స్ కార్డు చేయించుకోవాలని భవన నిర్మాణ సంఘం రాష్ట్ర నాయకుడు నర్రా గిరి పిలుపునిచ్చారు. శంషాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కార్మికుడు తన శ్రమతో సమాజ నిర్మాణానికి పునాది వేస్తాడని, అలాంటి కార్మికుల భద్రత కోసం ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. ఈ అవకాశాలను సద్వినియోగం చేసుకోవడం ద్వారా కార్మికులు తమ కుటుంబాలకు ఆర్థిక రక్షణ కల్పించవ చ్చున్నారు. ప్రమాదవశాత్తు మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల ప్రమాద బీమా, సహజ మరణానికి రూ.2 లక్షల ఆర్థిక సాయం, అంగవైకల్యం చెందిన వారికి రూ.5 లక్షల వరకు సహాయం అందుతుందని వివరించారు. అలాగే పిల్లల వివాహాలకు, మహిళా కార్మికుల ప్రసూతి అవసరాలకు, వైద్య చికిత్సలకు ప్రభుత్వం అందిస్తున్న సహాయాన్ని ప్రతి కార్మికుడు పొందాలని సూచించారు. ఈరోజు తీసుకునే చిన్న నిర్ణయం రేపటి కుటుంబ భద్రతకు పెద్ద అండగా నిలుస్తుంది. అందుకే ప్రతి కార్మికుడు ఇన్సూరెన్స్ కార్డు చేయించుకుని ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలను పొందాలి" అని నర్రా గిరి అన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీను, రాజు, నాయక్ తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యోగుల అంకితభావమే సంస్థ అభివృద్ధికి పునాది: రిజిస్ట్రార్ డా. విద్యాసాగర్

**రాజేంద్రనగర్, మే 30 ( వార్త వేదిక సూర్య ) :**






ఉద్యోగులు అంకితభావం, నీతి, నిజాయితీతో విధులు నిర్వహించినప్పుడే వ్యక్తిగత పురోగతితో పాటు సంస్థ అభివృద్ధి కూడా సాధ్యమవుతుందని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ డా. జి.ఈ.సీహెచ్. విద్యాసాగర్ అన్నారు.

విశ్వవిద్యాలయం పరిపాలనా భవనంలో ఆఫీస్ సబ్ ఆర్డినేట్‌గా పనిచేస్తున్న హరి సింగ్, డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్న ఈ. లక్ష్మీనారాయణ ఈ నెల 31న పదవీ విరమణ పొందనున్న సందర్భంగా శనివారం పరిపాలనా భవనం కమిటీ హాల్‌లో వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన రిజిస్ట్రార్ డా. విద్యాసాగర్ వారిద్దరినీ సన్మానించి, విశ్వవిద్యాలయానికి వారు అందించిన సుదీర్ఘకాల సేవలను ప్రశంసించారు. ఉద్యోగ జీవితంలో క్రమశిక్షణ, బాధ్యతాయుతమైన విధుల నిర్వహణ ఎంతో ముఖ్యమని పేర్కొన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న బోధన, బోధనేతర సిబ్బంది హరి సింగ్, లక్ష్మీనారాయణలతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకుంటూ, వారి సేవలను కొనియాడారు. పదవీ విరమణ అనంతరం వారి జీవితం ఆనందంగా, ఆరోగ్యంగా సాగాలని ఆకాంక్షించారు.

# బీజేపీ శిక్షణ మహాభియాన్‌లో పాల్గొన్న కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్



## - బూత్ స్థాయి బలోపేతంపై బీజేపీ కార్యకర్తలకు మార్గదర్శనం

**రాజేంద్రనగర్, మే 30 ( వార్త వేదిక సూర్య ) :**
భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహాభి యాన్--2026 కార్యక్రమం రంగారెడ్డి జిల్లాలోని పొద్దుటూరు ప్రగతి రిసార్ట్స్‌లో రెండు రోజుల పాటు ఘనంగా నిర్వహించబడింది. మే 29న ప్రారంభమైన ఈ శిక్షణా కార్యక్రమం శనివారం విజయవంతంగా ముగిసింది. పార్టీ సిద్ధాంతాలు,

సంస్థాగత నిర్మాణం, బూత్ స్థాయి బలోపేతం, ప్రజా సమస్యలపై పోరాటంశీ వంటి అంశాలపై కార్యకర్తలకు సమగ్ర అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణా శిబిరాన్ని ఏర్పాటు చేశారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న బీజేపీ ముఖ్య నాయకులు హాజరైయ్యారు. ఈ కార్యక్రమంలో కిస్మత్‌పూర్ మాజీ ఉపసర్పంచ్, రంగారెడ్డి జిల్లా బీజేపీ కార్యవర్గ సభ్యులు నిరుడు శేఖర్ ముదిరాజ్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశాభివృద్ధి, ప్రజాసేవ, జాతీయతకు భారతీయ జనతా పార్టీ కట్టుబడి పనిచేస్తోందని పేర్కొన్నారు. పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లి, ప్రజా సమస్యల పరిష్కారానికి కార్యకర్తలు అంకితభావంతో పనిచేయాలని సూచించారు.

ఇలాంటి శిక్షణా కార్యక్రమాలు కార్యకర్తల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించడంతో పాటు పార్టీ బలోపేతానికి దోహదపడతాయని ఆయన అభిప్రాయపడ్డారు. ప్రతి కార్యకర్త సిద్ధాంతపరంగా బలపడితేనే పార్టీ మరింత బలపడుతుందని అన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు,

కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి, రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్‌చార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరై కార్యకర్తలకు మార్గనిర్దేశం చేశారు.

అలాగే బండ్లగూడ జాగీర్ మున్సిపాలిటీకి చెందిన నాయకులు మహేష్ యాదవ్, నరేష్ యాదవ్, మహాలింగం, మల్లారెడ్డి, ప్రధాన్ పవన్ సాయి, గోపి గౌడ్, అభినయ్ తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ ట్యాంకర్ డ్రైవర్‌పై దాడి దుర్మార్గం

## బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలి: వ్యవస్థాపక అధ్యక్షుడు సీతారాం ధూలిపాల

**రాజేంద్రనగర్,మే 30 ( వార్త వేదిక సూర్య ) :**
మణికొండ ప్రాంతంలో విధులు నిర్వహిస్తున్న హెచ్‌ఎండబ్ల్యూఎస్ఎస్‌బీ వాటర్ ట్యాంకర్ డ్రైవర్ మణికాంతపై జరిగిన దాడి ఘటనను ది సిటిజన్స్ కౌన్సిల్ తీవ్రంగా ఖండించింది. ప్రజలకు తాగునీటిని సరఫరా చేసే కీలక బాధ్యతలు నిర్వర్తిస్తున్న సిబ్బందిపై దాడులు జరగడం అత్యంత ఆందోళనకరమని మండలి పేర్కొంది. అందిన వివరాల ప్రకారం, మణికాంత నిర్ణీత ప్రాంతానికి నీటి సరఫరా కోసం వెళ్లిన సమయంలో ఓ వినియోగదారు నీటిని మరో ప్రాంతానికి సరఫరా చేయాలని కోరినట్లు తెలుస్తోంది. అయితే అధికారిక ఆదేశాలకు విరుద్ధంగా వ్యవహ రించలేమని డ్రైవర్ స్పష్టం చేయడంతో వాగ్వాదం చోటుచేసుకుంది. అనంతరం వినియోగదారుడి సోదరుడు మణికాంతపై దాడి చేసినట్లు సమాచారం. ఈ ఘటనలో డ్రైవర్‌కు తీవ్ర గాయాలై ముక్కు నుంచి రక్తస్రావం జరిగినట్లు తెలిసింది. ఈ ఘటనపై స్పందించిన ది సిటిజన్స్ కౌన్సిల్ వ్యవస్థాపక అధ్యక్షుడు సీతారాం ధూలిపాల, ప్రభుత్వ సేవలు అందించే ఉద్యోగులు, కార్మికులు విధి నిర్వహణలో భాగంగా పనిచేస్తున్న సమయంలో వారిపై దాడులు జరగడం ప్రజాస్వామ్య సమాజానికి మంచిది కాదని అన్నారు. సేవలకు సంబంధించిన సమస్యలు లేదా అభ్యంతరాలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి చట్టబద్ధమైన మార్గాల్లో పరిష్కరించు కోవాలని ప్రజలకు సూచించారు. ట్యాంకర్ డ్రైవర్లు తీవ్ర ఎండల్లో ప్రజలకు తాగునీరు అందించేందుకు శ్రమిస్తున్న నేపథ్యంలో వారిపై హింసాత్మక చర్యలు పాల్పడడం ఖండనీయమని కౌన్సిల్ పేర్కొంది. ఘటనపై పోలీసులు సమగ్ర దర్యాప్తు చేపట్టి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని, భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని ది




సిటిజన్స్ కౌన్సిల్ డిమాండ్ చేశారు.

# మంచిరేవులలో చెత్త పారబోతపై కఠిన చర్యలు

## చెత్త పాయింట్ల తొలగింపు

## - చలివేంద్రాల ఏర్పాటు, నిబంధనలు ఉల్లంఘిస్తే జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు




**రాజేంద్రనగర్, మే 30 ( వార్త వేదిక సూర్య ) :**
నార్సింగి సర్కిల్-45 పరిధిలోని మంచిరేవుల గ్రామంలో పరిశుభ్రత పరిరక్షణకు జీహెచ్ఎంసీ అధికారులు కఠిన చర్యలు చేపట్టారు. గౌరవనీయులైన నార్సింగి సర్కిల్ డిప్యూటీ కమిషనర్ టి. కృష్ణమోహన్ రెడ్డి ఆదేశాల మేరకు సానిటరీ ఇన్‌స్పెక్టర్ లచ్చిరాం ఆధ్వర్యంలో గ్రామంలోని చెత్త కుప్పలను తొలగించి పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని రెండు చెత్త పాయింట్ల వద్ద గౌరవనీయులైన మంచిరేవుల మాజీ సర్పంచ్ సంజీవ రెడ్డి ఆధ్వర్యంలో చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. ప్రజలు ఇకపై ఆ ప్రదేశాల్లో చెత్త వేయకుండా జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచించారు.




అధికారుల హెచ్చరిక ప్రకారం, గ్రామస్తులు లేదా అద్దెదారులు ఎవరైనా ఈ ప్రదేశాల్లో చెత్త వేస్తే భారీ జరిమానాతో పాటు క్రిమినల్ కేసులు నమోదు చేయబడతాయి. ప్రతి ఇంటి నుంచి వెలువడే చెత్తను జీహెచ్ఎంసీ చెత్త సేకరణ ఆటోలకు మాత్రమే అందించాలని సూచించారు. అలాగే ఇంటి యజమానులు తమ వద్ద నివసించే అద్దెదారులకు కూడా ఈ నిబంధనల గురించి అవగాహన కల్పించాలని అధికారులు కోరారు. పరిశుభ్రమైన మంచిరేవుల గ్రామ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని డిప్యూటీ కమిషనర్ విజ్ఞప్తి చేశారు.



# అంగన్వాడీయే విద్యా వికాసానికి తొలి అడుగు

## -- బాబుల్‌రెడ్డి నగర్‌లో బడి బాట కార్యక్రమం

## - చిన్నారులకు సర్టిఫికెట్లు, యూనిఫాంల పంపిణీ

**రాజేంద్రనగర్, మే 30 ( వార్త వేదిక సూర్య ) :**







మైలర్ దేవ్‌పల్లి సెక్టార్ బాబుల్‌రెడ్డి నగర్‌లోని అంగన్వాడీ కేంద్రం-2లో శనివారం అంగన్వాడీ టీచర్ అనిత ఆధ్వర్యంలో "బడి బాట" కార్యక్రమం ఉత్సాహంగా నిర్వహించారు. అంగన్వాడీ విద్యను పూర్తి చేసుకున్న చిన్నారులకు సర్టిఫికెట్లు అందజేసి, నూతనంగా చేరిన విద్యార్థులకు యూనిఫాంలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అనిత మాట్లాడుతూ, నేటి చిన్నారులే రేపటి భారతదేశ నిర్మాతలు. వారి జీవిత ప్రయాణానికి అంగన్వాడీయే తొలి పాఠశాల, తొలి మార్గదర్శి" అని పేర్కొన్నారు. పిల్లల్లో క్రమశిక్షణ, పరిశుభ్రత, సామాజిక విలువలు, నేర్చుకునే ఆసక్తిని పెంపొందించడంలో అంగన్వాడీ కేంద్రాల పాత్ర ఎంతో కీలకమని అన్నారు. అంగన్వాడీ కేంద్రాలు కేవలం పోషకాహారం అందించే కేంద్రాలు మాత్రమే కాకుండా, చిన్నారుల మానసిక, శారీరక, సామాజిక వికాసానికి బలమైన పునాదిని వేస్తాయని తెలిపారు. ఆటలు, పాటలు, కథలు, చిత్రలేఖనం వంటి కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సృజనాత్మకతను వెలికితీసి విద్య పట్ల ఆసక్తిని పెంచుతున్నామని వివరించారు. ఒక్కో చిన్నారి విజయం వెనుక తల్లిదండ్రుల సహకారం, ఉపా ధ్యాయుల మార్గదర్శకత్వం తప్పనిసరి. పిల్లలను చిన్న వయస్సులోనే అంగన్వాడీల్లో చేర్పించడం ద్వారా వారి భవిష్యత్తుకు బలమైన పునాది వేయవచ్చు" అని ఆమె సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాహారం, ప్రాథమిక విద్య, ఆరోగ్య సేవలు, గర్భిణులు మరియు బాలింతలకు అందించే సంక్షేమ కార్యక్రమాలను ప్రతి కుటుంబం సద్వినియోగం చేసుకోవాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లిదండ్రులు, విద్యార్థులు, అంగన్వాడీ సిబ్బంది పాల్గొని చిన్నారులను ప్రోత్సహించారు.

సంపుటి : 2 సంచిక: 11 వార్త వేదిక సూర్య హైదరాబాద్ ఆదివారం, మే 31, 2026



# ఘనంగా సిఐటియు ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

యాదాద్రి భువనగిరి మే 30 వార్తా వేదిక సూర్య

కార్మికుల హక్కుల సాధనలో సిఐటియు పోరాటాలు చిరస్మరణీయం సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవం శనివారం భువనగిరి పట్టణంలో ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ మాట్లాడుతూ దేశంలోని కార్మిక, కూలీ వర్గాల హక్కుల పరిరక్షణ కోసం గత 56 సంవత్సరాలుగా నిరంతర పోరాటాలు సాగిస్తున్న సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ (సిఐటియు) 56వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని భువనగిరి పట్టణంలో ఇండస్ట్రియల్ లో కేంద్రంలో నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు మాయ కృష్ణ సిఐటియు జెండాను ఆవిష్కరించారు.

ఈ సందర్భంగా కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత వంటి అనేక హక్కులు కార్మిక ఉద్యమాల ఫలితంగానే సాధ్యమయ్యాయని తెలిపారు. నేడు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తూ కార్పొరేట్ సంస్థలకు అనుకూలంగా విధానాలు అమలు చేస్తున్నాయని విమర్శించారు.

అసంఘటిత రంగ కార్మికులు, ఉపాధి హామీ కార్మికులు, పారిశుద్ధ్య కార్మికులు, భవన నిర్మాణ కార్మికులు, వ్యవసాయ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోసం సిఐటియు నిరంతరం పోరాడుతుందని తెలిపారు. కార్మికుల ఐక్యతే వారి బలం అని, కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా మరింత సంఘటితంగా ఉద్యమాలు నిర్మించాలని పిలుపునిచ్చారు.

కార్మిక వర్గ విముక్తి, సమాన హక్కులు, సామాజిక న్యాయం సాధన కోసం సిఐటియు తన పోరాట పంథాను కొనసాగిస్తుందని పేర్కొన్నారు.

నూతన లేబర్ కోడ్లను వ్యతిరేకిస్తూ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రత్యేక తీర్మానం ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కార్మి కుల హక్కులను బలహీనపరిచే ఈ కోడ్ల అమలును అడ్డుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రావాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం ఇటీవల పెంచిన కనీస వేతనాల్లో శాస్త్రీయత లోపించిందని విమర్శించారు. పెరిగిన నిత్యావసర ధరలు, జీవన వ్యయం, కార్మిక కుటుంబాల అవసరాలను పరిగణనలోకి తీసుకోకుండా వేతనాలు నిర్ణయించారని ఆరోపించారు. కార్మికులకు గౌరవప్రదమైన జీవనం అందేలా శాస్త్రీయ ప్రమాణాలతో కనీస వేతనాలను పునర్నిర్ణయించాలని డిమాండ్ చేశారు. ఈ అంశాలన్నింటిపైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణమే సానుకూల నిర్ణయాలు తీసుకోవాలని వారు కోరారు. నూతన లేబర్ కోడ్ల ఉపసంహరణ, శాస్త్రీయ ప్రమాణాలతో కనీస వేతనాల నిర్ణయం, అసంఘటిత కార్మికులకు సామాజిక భద్రత, ఉద్యోగ భద్రత కల్పించాలన్నారు. కార్మిక వ్యతిరేక విధానాలను ఉపసంహరించకపోతే సీఐటీయూ ఆధ్వర్యంలో పోరాటాలను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిఐటియు భువనగిరి పట్టణ కన్వీనర్ గంధ మల్ల మాతయ్య సరస్వతి గ్యాస్ నాయకులు ఆనగంటి వెంకటేష్ మల్లారెడ్డి కొలుపుల నాగరాజు ఎల్లేష్ శంకర్ భవన నిర్మాణ కత్తెర పట్ల శంకర్ వెంకటరత్నమ్మ బిక్షపతి మున్సిపల్ నాయకులు దండు నరసింహ మైసయ్య రాములు సుధాకర్ ఇండస్ట్రీ ఏరియాలో బిక్షపతి కాంతమ్మ భాస్కర్ వివిధ యూనియన్ల నాయకులు, కార్మికులు, సిఐటియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మధుభన్ కాలనీలో 'హిందూ సమ్మేళనం'






**- ఉదయం 8 గంటలకు భారీ బైక్ ర్యాలీ..**
**సాయంత్రం 6 గంటలకు మహాసమ్మేళనం**
**- కాలనీల్లో ముగిసిన కరపత్రాల పంపిణీ..**
**ఏర్పాట్లు పూర్తి**

రాజేంద్రనగర్, మే 30 ( వార్త వేదిక సూర్య ) :

అత్తాపూర్ సర్కిల్, మైలర్ దేవ్ పల్లి డివిజన్ పరిధిలోని మధుభన్ కాలనీ శ్రీ రామకృష్ణ హైస్కూల్ సర్కిల్ వద్ద నేడు (ఆదివారం) సాయంత్రం 6 గంటలకు నిర్వహించనున్న 'హిందూ సమ్మేళనం' కార్యక్రమానికి సర్వం సిద్ధమైంది. ఈ సమ్మేళనానికి ముందుగా నేడు ఉదయం 8 గంటలకే భారీ బైక్ ర్యాలీని నిర్వహించ నున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ మహాస మ్మేళనాన్ని విజయవంతం చేసేందుకు నిన్నటి వరకు పద్మశాలిపురం, మధుభన్ కాలనీ, టీ ఎన్ జి ఒ ఎస్ కాలనీ, ఆదర్శ కాలనీ, మరియు భావన ఋషి కాలనీలలో నిర్వాహకులు విస్తృతంగా పర్యటించి, స్థానిక ప్రజలకు కరపత్రాలను (ఆహ్వాన పత్రికలను) పంపిణీ చేస్తూ ముమ్మర ప్రచారం నిర్వహించారు.

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. హిందూ సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణ కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు. మన సనాతన ధర్మం, భారతీయ సంప్రదాయాలు ప్రపంచానికే ఆదర్శమని, వాటిని భావితరాలకు అందించడం ప్రతి హిందువు బాధ్యత అని పేర్కొన్నారు. యువత ధార్మిక చైతన్యంతో సమాజ సేవలో చురుగ్గా పాల్గొనాలని కోరారు. హిందూత్వ స్ఫూర్తిని చాటిచెప్పేలా నిర్వహించ తలపెట్టిన నేటి ఉదయం బైక్ ర్యాలీతో పాటు, సాయంత్రం జరిగే మహాసమ్మేళనానికి ఆయా కాలనీల నుండి ప్రతి కుటుంబం నుండి హాజరై, కార్యక్రమాలను పెద్ద ఎత్తున విజయవంతం చేయాలని వారు పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమాల్లో నాయకులు బొల్ల శ్రీనివాస్, కాశీగారి యాదగిరి, గంజి వెంకటేష్, దొంత రాజు, గంజి రాజు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# అమ్మ చరణధూళి బిడ్డలం : మంజుల పత్తిపాటి

నీ పాద ధూళి పుప్పొడి రేణువులం మేము..!
నీ కరుణామృత సింధు తరంగములం మేము..!

నీ కరస్పర్శ సౌభాగ్యమున సవరం చేసి...
మలిన చిత్తాంబుజమున మణిదీపమై వెలుగు తల్లి..!

దేహమే దేవాలయమని వేదం గానమాడగా...
దేహాన్నే భారమని భావించి తిరుగుతున్నాం..!
అంతరాలయంలో కొలువైన దేవుణ్ణి మరచి...
అలంకారాల గర్భంలో ఆత్మను దాచుకున్నాం..!

ప్రేమయే పరమపదమని నీ పలుకులు పలికినా... పగలనే పూజించి ద్వేషాన్ని హృదయంలో నిలిపుకున్నాం..!
కరుణయే కైలాసమని నీ చూపులు బోధించినా... కఠినత్వపు శిలలతో మనసును ముసుగు చేసుకున్నాం..!

నీ దయా జలధార ఒక చుక్క తాకగానే...
ఎండిన ఆశల నేలలో ఆనంద మొగ్గలు తొడిగెను..!
నీ నామస్మరణ ఒకసారి పలికగానే...
అజ్ఞానాంధకార గుహలలో జ్ఞానసూర్యుడు ఉదయించెను..!

తల్లి...! నీ పాదసేవలో పర్యావరణ పరిరక్షణ పూజగా మారాలి..!
నీ ఆశీస్సులతో ఆరోగ్య జీవనం యోగంగా వికసించాలి..!

ప్రకృతి, ప్రాణం, పరమాత్మ --- ఈ త్రివేణి సంగమమే జీవన సార్థకత అని చెప్పిన మంజుల పత్తిపాటి కలం భక్తి పుష్పాంజలి సమర్పించే.

**రచన: మంజుల పత్తిపాటి**
**మాజీ ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్**
**యాదాద్రి భువనగిరి జిల్లా**
**తెలంగాణ రాష్ట్రం**
**చరవాణి 9347042218**



# శిక్షణతోనే నాయకత్వానికి పదును



**- బీజేపీ శిక్షణ మహా అభియాన్‌లో కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి**





రాజేంద్రనగర్, మే 30 ( వార్త వేదిక సూర్య ) :

రాజకీయాల్లో విజయవంతమైన నాయకత్వానికి నిరంతర శిక్షణ, ప్రజలతో అనుబంధం అత్యంత ముఖ్యమని కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ రంగారెడ్డి జిల్లా ఆధ్వర్యంలో శంకర్‌పల్లి మండలంలోని ప్రగతి రిసార్ట్స్‌లో నిర్వహించిన పండిట్ దీన్ దయాల్ ఉపాధ్యాయ శిక్షణ మహా అభియాన్--2026 కార్యక్రమంలో ఆయన పాల్గొని జిల్లా నాయకులు, కార్యకర్తలకు మార్గదర్శనం చేశారు.రెండు రోజుల పాటు జరిగిన ఈ శిక్షణా శిబిరంలో పార్టీ సిద్ధాంతాలు, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారం, వివిధ అంశాలపై ప్రత్యేక తరగతులు నిర్వహించారు. ప్రారంభ కార్యక్రమానికి రాష్ట్ర బీజేపీ అధ్యక్షులు ఎన్. రామచంద్రరావు హాజరై పార్టీ కార్యకర్తలు ప్రజాసేవనే లక్ష్యంగా ముందుకు సాగాలని సూచించారు.ఈ సందర్భంగా బీజేపీ నాయకుడు ఆడికే మహేందర్ కేంద్ర మంత్రి జి. కిషన్ రెడ్డి ని మర్యాదపూర్వకంగా కలుసుకుని జిల్లా అభివృద్ధి, పార్టీ బలోపేతానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించారు.పార్టీ కార్యకర్తలకు రాజకీయ, సామాజిక, సంస్థాగత అంశాలపై అవగాహన కల్పించడమే ఈ శిక్షణ మహా అభియాన్ ముఖ్య ఉద్దేశమని, భవిష్యత్తులో ప్రజలకు మరింత సమర్థవంతంగా సేవలందించేందుకు ఈ కార్యక్రమం దోహదపడు తుందని నాయకులు తెలిపారు. శిక్షణతో కూడిన నాయకత్వమే సమాజాభివృద్ధికి బాటలు వేస్తుందని వారు పేర్కొన్నారు.

# దోపిడీ కేసులో నిందితుల అరెస్ట్

జగద్గిరిగుట్ట, మే 30: వార్త వేదిక సూర్య )




దోపిడీకి పాల్పడి మహిళ గొలుసు లాక్కెళిన నిందితులను పోలీసులు అరెస్ట్ చేశారు. శనివారం కుత్బుల్లార్ డీసీపీ కోటిరెడ్డి వివరాలు వెల్లడించారు. ఈనెల 26న శ్రీలత అనే మహిళ కుత్బుల్లాపూర్ బీరప్పనగర్‌లో మార్నింగ్ వాక్ చేస్తోంది. మున్సిపల్ ఆఫీసు దగ్గరలో వెనుకనుంచి ఆటోలో వచ్చిన కొందరు దుండగులు ఆమెపై దాడి చేసి, బాధితురాలి మెడలోని రెండుతులాల బంగారు గొలుసు, సెల్‌ఫోన్ లాక్కుని పరారయ్యారు.

ఆమె ఫిర్యాదుతో పోలీసులు సీసీటీవీ, సాంకేతిక ఆధారాలతో దర్యాప్తు చేశారు. నిందితులు జగద్గిరిగుట్ట పోలీస్‌స్టేషన్ పరిధి ఎల్లమ్మబండ సిక్కుబస్తీకి చెందిన వారిగా గుర్తించారు. ఎలమ్మబండలో ఆటో రిక్షా చోరీచేసి ఆపై బంగారు గొలుసు లాకెళ్లారు. పాతనేరస్తులైన వీరు కేపీహెచ్‌బీ, దుండిగల్, కుత్బుల్లాపూర్, చింతల్, హెచ్‌ఎంటీ అటవీ ప్రాంతాల్లో దోపిడీలు, చైన్‌స్నాచింగ్‌కు పాల్పడేవారు. వెల్డింగ్ పనులు చేసేవీరు మత్తు పదార్థాలకు బానిసై నేరాలకు పాల్పడుతున్నట్టు డీసీపీ తెలిపారు. కేసులో నిందితులు గోవింద్‌సింగ్, కరణ్‌సింగ్, హర్‌దీప్‌సింగ్‌ను రిమాండ్‌కు బాల నేరస్తుడిని జువైనల్ హోంకు పంపారు. వారినుంచి గొలుసు, ఆటో, బైక్ స్వాధీనం చేసుకున్నారు. మరో నిందితుడు పరారీలో ఉన్నట్టు తెలిపారు.

# ఘనంగా సిఐటియు 56 వ ఆవిర్భావ దినోత్సవం

**కార్మిక హక్కుల సాధనే జxుఖ ధ్యేయం**
**కల్లూరి మల్లేశం సిఐటీయు జిల్లా కార్యదర్శి**

పెద్దకందుకూరు(మే 30) ( వార్త వేదిక సూర్య )

పెద్దకందుకూరులోని ప్రీమియర్ ఎక్స్ ప్లొసివ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్ సిఐటియు 56వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను శనివారం రోజున ఫ్యాక్టరీ ప్రాంగణంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి సీఐటీయూ జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ మే 30 ,1970 లో కలకత్తా నగరంలో కార్మికుల ఐక్యత - పోరాటం నినాదంతో సిఐటియు ఆవిర్భవించిందని నాటి నుండి దేశవ్యాప్తంగా కార్మిక వర్గ హక్కుల రక్షణ కోసం, దోపిడీకి వ్యతిరేకంగా సీఐటీయూ రాజీలేని పోరాటాలు చేస్తోందని కొనియాడారు. దేశవ్యాపితంగా ఉన్న స్కీమ్ వర్కర్స్ సమస్యలపై ,అసంఘటిత రంగ కార్మికుల సమస్యలపై పోరాడడంలో ముందున్న కార్మిక సంఘం సిఐటియు అని కొనియాడారు. దేశంలో అతిపెద్ద కార్మిక సంఘం గా గుర్తింపు పొందిన సంఘం సిఐటియు అని తెలియజేశారు. కార్మికుల పని గంటలు పెంచడం కోసం వాజపేయి ప్రధాన మంత్రి గా ఉన్నప్పటినుండి ప్రయత్నించారని, మోడీ అధికారంలోకి వచ్చిన నుండి ప్రయత్నించి ఇన్ని రోజులు ఆగడం కూడా సిఐటియు అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని ఐక్య




ఉద్యమాలు నిర్వహించడం వల్ల సాధ్యమైందని గుర్తుచేశారు.

2019 లో వేతన కోడ్ బిల్లు తెచ్చిన మోడీ అమలు చేయకుండా ఆపాదని అది దేశవ్యాపితంగా కార్మిక వర్గం నిర్వహిస్తున్న దేశవ్యాప్త సమ్మెల ప్రభావం అని గుర్తుచేశారు.స్వాతంత్ర్యానంతరం నేటికి 17 సమ్మెలు జరిగితే మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత 07 జాతీయ సమ్మెలు జరిగాయని తెలియజేశారు. లేబర్ కోడ్ లు తెచ్చినప్పటికీ బయపడి మోడీ ఆగాడని కానీ బీహార్ ఎన్నికలో బిజెపి కూటమి ఘనవిజయం సాధించడంతో లేబర్ కోడ్ ల అమలుకు నోటిఫికేషన్ ఇచ్చాడని,నేడు బెంగాల్ ఎన్నికలలో ఘనవిజయం




సాధించడంతో లేబర్ కోడ్ లకు రూల్స్ ఫ్రేమ్ చేశాడని విమర్శించారు.

నోయిడా కార్మికుల పోరాటానికి సంఘీభావంగా 3910 రూపాయలు కార్మికులు స్వచ్ఛందంగా విరాళాలు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం కి అందజేయడం జరిగింది.

సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సిఐటియు జెండాను సీనియర్ కామ్రేడ్స్ బీమగాని సోములు, యండి ఉస్మాన్ లు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రీమియర్ ఎక్స్ ప్లొసివ్స్ ఎంప్లాయిస్ యూనియన్ ప్రధాన కార్యదర్శి సి హెచ్ రమేష్, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు సుబ్బారు సత్యనారాణ, బోడ వెంకటయ్య, పుప్పాల గణేష్, జాగిలాపురం వెంకటేష్, శ్రీనివాస్ రెడ్డి, పాండు, శ్రీను, అన్నపూర్ణ, లలిత, పద్మజ, సురేష్, నగేష్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

సంపుటి : 2 సంచిక: 11 వార్త వేదిక సూర్య హైదరాబాద్ ఆదివారం, మే 31, 2026



# చిన్నారి ఊపిరితిత్తుల్లో ఇరుక్కున్న ఎల్ఈడీ..

## సర్జరీ ద్వారా తొలగించిన ఆర్మీ వైద్యులు

ముంబై: వార్త వేదిక సూర్య

ఆర్మీ వైద్యులు 9 నెలల పసికందు ప్రాణాలు కాపాడారు. ఆ చిన్నారి మింగిన చిన్న ఎల్ఈడీ ఊపిరితిత్తులో ఇరుక్కున్నది. ఈ నేపథ్యంలో ఆర్మీ డాక్టర్లు అత్యంత క్లిష్టమైన, ప్రమాదకరమైన శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించారు. చిన్నారి ఉపిరితిత్తులోని ఎల్ఈడీని సురక్షితంగా తొలగించారు. మహారాష్ట్రకు చెందిన 9 నెలల శిశువు పొరపాటున చిన్న ఎల్ఈడీని మింగింది. పూణేలోని ఆర్మీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ కార్డియో–థొరాసిక్ సైన్సెస్ (ఏఐసీటీఎస్)కు ఆ చిన్నారిని తరలించారు.

కాగా, ఆర్మీ డాక్టర్లు ఆ శిశువును పరిశీలించారు. ఆ చిన్నారి మింగిన చిన్న ఎల్ఈడీ, ఎడమ ఊపిరితిత్తులలో లోతుగా ఇరుక్కున్నట్లు గుర్తించారు. దీంతో ఆర్మీ వైద్యులు బ్రాంకోస్కోపీ సర్జరీ నిర్వహించారు. కెమెరాతో కూడిన ఒక సన్నని, వంగే గొట్టాన్ని పసికందు గొంతు ద్వారా ఊపిరితిత్తులలోకి పంపారు. ఎడమ ఊపిరితిత్తుల వాయుమార్గంలో లోతుగా ఇరుక్కున్న తుప్పు పట్టే తీగలున్న ప్రమాదకరమైన ఎల్ఈడీని సురక్షితంగా బయటకు తీశారు. అరుదైన సర్జరీ ద్వారా 9 నెలల పసికందు ప్రాణాలను కాపాడినట్లు ఎక్స్ పోస్ట్‌లో ఆర్మీ పేర్కొంది. దీంతో ఆర్మీ డాక్టర్లపై ప్రశంసలు వెల్లువెత్తాయి.

# పదవ తరగతి సప్లిమెంటరీ పరీక్షల నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలి : అదనపు కలెక్టర్ వేణుగోపాల్



కొత్తగూడెం, వార్త వేదిక సూర్య:

జూన్ 5 నుండి 12, 2026 వరకు నిర్వహించనున్న పదవ తరగతి అడ్వాన్స్‌డ్ సప్లిమెంటరీ పరీక్షలను సజావుగా, పకడ్బందీగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని అదనపు కలెక్టర్ వేణుగోపాల్ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. శనివారం ఐ డి ఓ సి కార్యాలయం అదనపు కలెక్టర్ ఛాంబర్‌లో నిర్వహించిన జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ, జూన్ 5వ తేదీ నుండి జూన్ 12వ తేదీ వరకు ప్రతిరోజూ ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు పరీక్షలు నిర్వహించనున్నట్లు తెలిపారు. జిల్లాలో మొత్తం 1,399 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరు కానున్నారని, వారి కోసం నాలుగు పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు.

పరీక్షల నిర్వహణ కోసం నాలుగు మంది చీఫ్ సూపరింటెండెంట్లు, నాలుగు మంది డిపార్ట్‌మెంటల్ అధికారులు, నాలుగు సిట్టింగ్ స్క్వాడ్లు, రెండు ఫ్లయింగ్ స్క్వాడ్లను నియమించినట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులకు తాగునీరు, ఫ్యాన్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు, మరుగుదొడ్లు, ప్రాథమిక వైద్య సదుపాయాలు అందుబాటులో ఉండేలా చర్యలు చేపట్టినట్లు తెలిపారు. విద్యార్థులు పరీక్షలకు ముందురోజే తమ పరీక్షా కేంద్రాలను తెలుసుకోవాలని , పరీక్ష జరిగే రోజు కనీసం గంట ముందుగానే కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. సెల్‌ఫోన్లు, స్మార్ట్ వాచ్‌లు, ఇతర ఎలక్ట్రానిక్ గాడ్జెట్లను పరీక్షా కేంద్రాల్లోకి అనుమతించబోమని స్పష్టం చేశారు. పరీక్షల నిర్వహణలో విద్యుత్ సరఫరా, రవాణా, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు, తాగునీటి సదుపాయాల విషయంలో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి పరీక్షలను విజయవంతం చేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి బి. నాగలక్ష్మి, వైద్యశాఖ ప్రతినిధి డా. టి. ప్రతాప్, విద్యుత్ శాఖ డీఈ పి.ఎస్.వి.ఎస్. నందయ్య, ఇల్లందు మున్సిపాలిటీ ప్రతినిధి డి. శ్రీనివాస్, ఆర్టీసీ ప్రతినిధి కె. మోహన్‌రావు, డీపీఓ కార్యాలయ ప్రతినిధి ఎస్. శ్రీనివాస్, పోస్టల్ శాఖ ప్రతినిధి ఎం.డి. అలీం, కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ ప్రతినిధి ఎం. అశోక్, పోలీసు శాఖ ప్రతినిధి పి.డి. క్రిస్టఫర్, విద్యాశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ శంభు ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ (పరీక్షలు) ఎస్. మాధవరావు తదితర అధికారులు పాల్గొన్నారు

# రైతుల మేలు కోసం ఎన్ని కేసులైనా భరిస్తాం




వంగూరు, మే 30 : వార్త వేదిక సూర్య

రైతుల మేలు కోసం, మండల అభివృద్ధి కోసం ఎన్ని కేసులైనా భరిస్తామని బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు గణేశ్‌రావు, మా ర్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ మందా రాజేందర్‌రెడ్డి, జిల్లా నాయకుడు అంకు సురేందర్ పేర్కొన్నా రు. మండలకేంద్రంలోని పార్టీ కార్యాలయంలో వారు మాట్లాడుతూ ఈనెల 27వ తేదీ రైతు సమస్యలపై బీఆర్ఎస్ ఆధ్వర్యంలో చేపట్టిన రైతు మహాధర్నా విజయవంతం కావడంతో జీర్ణించుకోలేని అధికార కాంగ్రెస్ నేతలు బీఆర్ఎస్ నేతలపై అక్రమ కేసులు నమోదు చేయించారన్నారు.

రైతు ధర్నా కోసం బీఆర్ఎస్ తరఫున అనుమతి కోసం పోలీసులకు దరఖాస్తు చేశామని, వారే వచ్చి ఇక్కడ స్టేజి ఏర్పాటు చేసుకోవాలని సూచిస్తే వారి సూచన మేర కు స్టేజి ఏర్పాటు చేశామన్నారు. కానీ వారిపై ఎవరి ఒత్తిడి ఉందో తెలియదు కానీ మాపై కేసులు చేశారన్నారు. రైతుల ధాన్యం కొనుగోలు చేయాలని ధర్నా చేపడితే రైతులకు న్యాయం చేసేది పోయి తిరిగి ధర్నా ఎట్లా చేస్తారని మాపై కేసులు పెట్టి భయపెట్టాలని చూస్తున్నారని మండిపడ్డారు.

మీరు ఎన్ని కుట్రలు చేసినా రైతుల పక్షాన బీఆర్ఎస్ పోరాటం చేయడం ఆగదన్నారు. మండలంలోని సీఎం సొంత గ్రామమైన కొండారెడ్డిపల్లిలో మాత్రమే అభివృద్ధి పరుగులు పెడుతుందని, మిగిలిన గ్రామాలు ఏం పాపం చేశాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా మండల కాంగ్రెస్ నేతలకు మండలంపై ప్రేమ ఉంటే ప్రతి గ్రామ అభివృద్ధికి రూ.5 కోట్ల చొప్పున నిధులు మంజూరు చేయించి మండల అభివృద్ధికి పాటు పడాలని వారు కోరారు. సమావేశంలో మండల నాయకులు ఎల్లాగౌడ్, నాయకులు నిజాముద్దీన్, భాస్కర్, జంగయ్య, మురళి, శివకుమార్, సుమన్, జంగయ్య పాల్గొన్నారు.

# బాలికల్లో నాయకత్వ లక్షణాలు పెంపొందించాలి




## జిల్లా కలెక్టర్ అంకిత్

కొత్తగూడెం వార్త వేదిక సూర్య:

ప్రజాపాలన–ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణలో భాగంగా మహిళా వారోత్సవాల సందర్భంగా శనివారం ఐడీఓసీ కార్యాలయ సమావేశ మందిరంలో గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో కౌమారదశ బాలికలతో మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ అంకిత్ ముఖ్య అతిథిగా హాజరై బాలికలు నిర్వహించిన మాక్ పార్లమెంట్‌ను పరిశీలించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, మహిళా హక్కులు, విద్య ప్రాధాన్యత వంటి అంశాలపై బాలికలు నిర్వహించిన చర్చలను అభినందించారు.

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మాక్ పార్లమెంట్ ద్వారా బాలికలకు పార్లమెంటరీ వ్యవస్థ, చట్టసభల పనితీరు, ప్రశ్నోత్తరాల సమయం, బిల్లుల ప్రవేశపెట్టడం, చట్టాల రూపకల్పన వంటి అంశాలపై అవగాహన కల్పించారు. అలాగే మహిళా సాధికారత, ప్రజాస్వామ్య వ్యవస్థలో మహిళల పాత్ర, సామాజిక బాధ్యతలు, నాయకత్వ లక్షణాల అభివృద్ధి వంటి అంశాలపై చర్చలు నిర్వహించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, మహిళా హక్కులు, సమాజ అభివృద్ధిలో మహిళల భాగస్వామ్యం వంటి కీలక అంశాలను మాక్ పార్లమెంట్‌లో ప్రస్తావించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, బాలికల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, నిర్ణయ సామర్థ్యం, సామాజిక బాధ్యత పెంపొందించేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థ, చట్టసభల పనితీరు, చట్టాల రూపకల్పన ప్రక్రియ, ప్రజాప్రతినిధుల బాధ్యతలు, పౌరుల హక్కులు, బాధ్యతలపై అవగాహన కల్పించడమే మాక్ పార్లమెంట్ నిర్వహణ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. జిల్లావ్యాప్తంగా 15 నుంచి 18 సంవత్సరాల వయస్సు గల కౌమారదశ బాలికల కోసం ప్రత్యేకంగా 529 స్నేహ గ్రూపులు ఏర్పాటు చేసినట్లు కలెక్టర్ తెలిపారు. స్వయం సహాయక సంఘాల తరహాలో ఏర్పాటు చేసిన ఈ స్నేహ గ్రూపుల ద్వారా బాలికల్లో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలు, సామాజిక చైతన్యం పెంపొందించేందుకు చర్యలు చేపడుతున్నామని చెప్పారు. ఈ స్నేహ గ్రూపుల సభ్యులైన బాలికలతోనే మాక్ పార్లమెంట్ కార్యక్రమాన్ని నిర్వహించినట్లు వెల్లడించారు. పార్లమెంట్ ఎలా పనిచేస్తుంది, ప్రజలకు సంబంధించిన అంశాలు ఎలా చర్చకు వస్తాయి, బిల్లులు ఎలా ప్రవేశపెడతారు, చట్టాలు ఎలా రూపొందుతాయి వంటి అంశాలను బాలికలు తెలుసుకోవడం అవసరమని కలెక్టర్ అన్నారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో చర్చలు, వాదోపవాదాలు కీలకమైనవని, ప్రతి చట్టం ప్రజల అవసరాలు, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రూపొందించబడుతుందని తెలిపారు. చట్టాలను రూపొందించడం శాసన వ్యవస్థ బాధ్యత కాగా, వాటిని అమలు చేయడం ప్రభుత్వ యంత్రాంగం బాధ్యత అని కలెక్టర్ వివరించారు. చట్టాల అమలు తీరును న్యాయవ్యవస్థ పర్యవేక్షిస్తుందని పేర్కొన్నారు. ప్రజాస్వామ్యం అనేది ప్రజల భాగస్వామ్యంతో నడిచే గొప్ప వ్యవస్థ అని, దాని గురించి ప్రతి విద్యార్థి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. బాల్య వివాహాల నిర్మూలన, మహిళల భద్రత, మహిళా హక్కులు, వరకట్న నిషేధం, లింగ సమానత్వం, బాలికల విద్య వంటి అంశాలపై కౌమారదశలోనే అవగాహన పెంపొందించుకోవాల్సిన అవసరం ఉందని కలెక్టర్ అన్నారు. విద్యతో పాటు సామాజిక, రాజ్యాంగ, రాజకీయ అంశాలపై అవగాహన కలిగి ఉంటే బాలికలు భవిష్యత్తులో సమాజ అభివృద్ధిలో కీలక పాత్ర పోషించగలరని తెలిపారు. అనంతరం బాలికలు జిల్లా పోలీసు సూపరింటెండెంట్ రోహిత్ రాజుతో నిర్వహించిన ముఖాముఖి కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామాలు, సమాజంలో ఎదురవుతున్న వివిధ సమస్యలపై బాలికలు ప్రశ్నలు అడిగి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో గంజాయి సరఫరా వల్ల యువత, కుటుంబాలపై పడుతున్న ప్రతికూల ప్రభావాలు, బెల్ట్ షాపులు, గుడుంబా వంటి మద్యపాన వ్యసనాల కారణంగా చిన్న వయస్సులోనే యువత బానిసలుగా మారుతున్న పరిస్థితులు, వాట్సాప్ తదితర సోషల్ మీడియా వేదికల ద్వారా అపరిచితులతో పరిచయాల వల్ల ఎదురయ్యే ప్రమాదాలు, గ్రామీణ ప్రాంతాల్లో కొనసాగుతున్న బాల్య వివాహాల సమస్యలపై చర్చ జరిగింది. ఈ అంశాలపై ఎస్పీ బాలికలకు చట్టపరమైన నిబంధనలు, భద్రతా చర్యలు, జాగ్రత్తలపై సమగ్ర అవగాహన కల్పించారు. జిల్లా చైల్డ్ ప్రొటెక్షన్ అధికారి బాల్య వివాహాల నిర్మూలన, బాలల హక్కులు, బాలలపై హింస మరియు గృహహింస నివారణ, బాలల రక్షణకు సంబంధించిన చట్టాలు, సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కల్పించారు. సమాజంలో బాలికలు ధైర్యంగా ముందుకు సాగేందుకు, తమ హక్కులను తెలుసుకొని వినియోగించుకోవడానికి ఇటువంటి కార్యక్రమాలు దోహదపడతాయని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణాభివృద్ధి అధికారి విద్యాచందన, అడిషనల్ డి ఆర్ డి ఓ బి.నీలేష్, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు సోయం సుజాత , జడ్పీ సీఈఓ డ డీఈఓ నాగలక్ష్మి, సీపీఓ సంజీవరావు, డీడబ్ల్యూఓ స్వర్ణ లెనినా , డీపీఎంలు, ఏపీఎంలు, కిషోర బాలికల సంఘాల సభ్యులు, ఇతర సంబంధిత శాఖల ప్రతినిధులు పాల్గొన్నారు

# గోదావరి పుష్కరాల ఏర్పాట్లపై సమగ్ర చర్యలు చేపట్టాలి

## -దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్

కొత్తగూడెం - వార్త వేదిక సూర్య:

2027లో నిర్వహించనున్న గోదావరి పుష్కరాలు విజయవంతంగా నిర్వహించేందుకు, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేస్తూ సమగ్ర చర్యలు చేపట్టాలని దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ ఆదేశించారు. శనివారం హైదరాబాద్ నుండి దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావుతో కలిసి గోదావరి పరివాహక జిల్లాల కలెక్టర్లతో గోదావరి పుష్కరాల సందర్భంగా చేపట్టాల్సిన ఏర్పాట్లపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు.

ఈ సందర్భంగా ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యర్ మాట్లాడుతూ, పుష్కరాల సందర్భంగా లక్షలాది మంది భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు ఆచరించేందుకు తరలివచ్చే అవకాశం ఉన్నందున ముందస్తు ప్రణాళికలతో అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ముఖ్యంగా స్నాన ఘాట్‌ల అభివృద్ధి, రహదారి సదుపాయాలు, పార్కింగ్ ఏర్పాట్లు, తాగునీటి సరఫరా, పారిశుద్ధ్యం, వైద్య సేవలు, భద్రతా ఏర్పాట్లు వంటి అంశాలపై ప్రత్యేక దృష్టి సారించాలని ఆదేశించారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా స్నాన ఘాట్‌ల వద్ద అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించేందుకు తగిన ప్రతిపాదనలు సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించాలని సూచించారు. ఆయా జిల్లాల కలెక్టర్లు తమ పరిధిలో చేపట్టాల్సిన పనుల పురోగతిని నిరంతరం సమీక్షిస్తూ, సంబంధిత శాఖలతో సమన్వయం చేసుకొని పుష్కరాలను విజయవంతం చేయాలని పేర్కొన్నారు. అందిన ప్రతిపాదనల మేరకు ప్రాధాన్యత పనులకు అత్యున్నత ప్రాధాన్యత ఇచ్చి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంకిత్ మాట్లాడుతూ, గోదావరి పుష్కరాల నిర్వహణకు సంబంధించి ఇరిగేషన్, ఆర్ డ బి, పంచాయతీరాజ్, దేవాదాయ శాఖల ద్వారా చేపట్టనున్న పనులను వివరించారు. ఘాట్‌ల అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన, రహదారుల విస్తరణ, నూతన రహదారుల నిర్మాణం తదితర పనులకు సంబంధించి ఆయా శాఖల ద్వారా ఇప్పటికే ప్రతిపాదనలు సిద్ధం చేసి పంపినట్లు తెలిపారు. అదనంగా అవసరమైన రహదారులు మరియు ఇతర మౌలిక సదుపాయాల అభివృద్ధికి సంబంధించిన ప్రతిపాదనలను కూడా ప్రభుత్వానికి పంపనున్నట్లు తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో భద్రాచలం దేవస్థానం ఈవో దామోదర్ రావు, జెడ్పీ సీఈఓ నాగలక్ష్మి, సీపీఓ సంజీవరావు, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు




# భారతీయ స్టాక్ మార్కెట్లు భారీగా పతనం..

## 1100 పాయింట్లు నష్టపోయిన సెన్సెక్స్.. రూ.5 లక్షల కోట్లు నష్టం

హైదరాబాద్ : వార్త వేదిక సూర్య:

భారతీయ స్టాక్ మార్కెట్లు శుక్రవారం భారీగా పతనమయ్యాయి. ఉదయం స్వల్ప లాభాల్లో ప్రారంభమైన ట్రేడింగ్ చివరికి అమ్మకాల ఒత్తిడి కారణంగా భారీనష్టాల్లో ముగిసింది. బీఎస్ఈ సెన్సెక్స్ 1,092.06 పాయింట్లు (1.44 శాతం) నష్టపోయి 74,775.74 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఇంట్రాడేలో 76,220.02 పాయింట్ల గరిష్టాన్ని తాకినప్పటికీ చివరికి నష్టాల్లో ముగిసింది.

ఎన్ఎస్ఈ నిఫ్టీ కూడా 359.40 పాయింట్లు (1.50 శాతం) నష్టపోయి 23,547.75 వద్ద ముగిసింది. దేశంలో ఇన్వెస్టర్ల సంపద ఈ ఒక్కరోజే దాదాపు రూ.5 లక్షల కోట్లు నష్టపోయింది. ప్రస్తుతం మార్కెట్ విలువ రూ.466 లక్షల కోట్లుగా ఉంది. దేశంలో రుతుపవనాల రాక ఆలస్యం కానుందనే వార్తలు, అమెరికా––ఇరాన్ మధ్య శాంతి చర్చలు కొలిక్కి రాకపోవడం మార్కెట్ పతనానికి ప్రధాన కారణాలు. దేశంలో రుతపవనాలు ఆలస్యమైతే వర్షాలు సరిగ్గా కురవవు. దీనివల్ల వ్యవసాయ రంగం తీవ్ర సంక్షోభాన్ని ఎదుర్కోవాల్సి వస్తుందనే భయం మార్కెట్‌ను దెబ్బతీసింది.

సెన్సెక్స్ 30 సూచీలో ఇన్ఫోసిస్, ఎల్అండ్‌టీ, టెక్ మహీంద్రా, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ షేర్లు లాభాలు చవిచూడగా, మిగతా షేర్లు భారీగా నష్టపోయాయి. వాటిలో మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా స్టీల్, పవర్ గ్రిడ్ కార్పొరేషన్ షేర్లు ఎక్కువగా నష్టాలు చవిచూశాయి. మరోవైపు డాలర్‌తో రూపాయి మారక విలువ 95.05గా ఉంది. అంతర్జాతీయ మార్కెట్‌లో బ్యారెల్ క్రూడాయిల ధర 91.40 డాలర్లుగా ఉంది. బంగారం ఔన్స్ ధర 4530 డాలర్ల వద్ద కొనసాగుతోంది.

# ఈనెల 31న ఆర్టీసీ ఉద్యోగులు డిమాండ్ డే ను పాటించాలి : జేఏసీ పిలుపు

హైదరాబాద్ : వార్త వేదిక సూర్య:




రాష్ట్ర ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కోసం జూన్ 2న అపాయింటెడ్ డేట్‌ను ప్రకటించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 31న కార్మికులందరూ డిమాండ్ డే ( ఐవమ్ఖఅఐ ఖుఎ) ను పాటించాలని ఆర్టీసీ జేఏసీ ( =ఙజ జీూజ ) నాయకులు పిలుపునిచ్చారు. శుక్రవారం ఆర్టీసీ ఎంప్లాయిస్ యూనియన్ కార్యాలయంలో జేఏసీ నాయకులు ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో జేఏసీ చైర్మన్ ఈదురు వెంకన్న, వైస్ ఛైర్మన్ ఎం.థామస్ రెడ్డి, కో–కన్వీనర్ బి.యాదగిరి మాట్లాడారు. జఙఎ డ రాశీమ్ఖశ్రీ +బఅఒవం

గత ప్రభుత్వం ఆర్టీసీ కార్మికులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి చర్యలు చేపట్టి శాసనసభలో బిల్లు కూడా పాస్ చేసిందని గుర్తు చేశారు. కేవలం విలీన తేదీని ప్రకటించాల్సిన సమయంలో ప్రభుత్వాలు మారాయని తెలిపారు. ఇటీవల ఆర్టీసీ సమ్మె సందర్భంగా మంత్రులతో కూడిన ఉపసంఘం ఆర్టీసీ ఉద్యోగులను ప్రభుత్వంలో విలీనం చేయటానికి అధికారికంగా ప్రకటన చేశారని తెలిపారు.

ఇటీవల విలీనం కంటే ముందు ఎన్నికలు నిర్వహిస్తామని ప్రభుత్వం ప్రకటించటంతో కార్మికుల్లో తీవ్ర గందరగోళం నెలకొన్నదని అన్నారు. ఆర్టీసీ విలీనానికి అపాయింటెడ్ తేదీని తెలంగాణ ఆవిర్భావ దినమైన జూన్ 2న ముఖ్యమంత్రి ప్రకటించాలని కోరుతూ మే 31 న సింగిల్ డిమాండ్ పై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని డిపో, యూనిట్లలో ఎర్ర బ్యాడ్జీలు ధరించి డిమాండ్ డే పాటించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో నాయకులు ఎం.ఎస్.అలీ, డి.గోపాల్, జె.రాఘవులు, బుద్ధ విశాల్, మనోహర్, ఎ.ఎస్.రెడ్డి, జనార్దన్, వెంకటయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# సమాజ్‌వాదీ పార్టీ నాయకురాలిపై దాడి..

## ఐదుగురిపై కేసు నమోదు

లక్నో: సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) నాయకురాలిపై దాడి జరిగింది. వ్యాపార భాగస్వామి కుటుంబ సభ్యులు ఆమె ఇంటికి చేరుకున్నారు. ఘర్షణ నేపథ్యంలో ఆ నాయకురాలిని దారుణంగా కొట్టారు. తీవ్రంగా గాయపడిన ఆమె ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నది. (ఝుఎని శీఅ ౡా షశీమ్ఖఅ శ్రీమ్ఖఎవతీ) ఉత్తరప్రదేశ్‌లోని చందౌలి జిల్లాలో ఈ సంఘటన జరిగింది. ఎస్పీ మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు గార్గీ పటేల్, కాశీ విద్యాపీఠ్ బ్లాక్ మాజీ అధ్యక్షుడు ప్యారేలాల్ యాదవ్ మధ్య ప్రాపర్టీ డీలింగ్ వ్యాపారానికి సంబంధించిన భాగస్వామ్యమున్నది. ఈ నేపథ్యంలో వ్యాపార అంశంపై మాట్లాడేందుకు గార్గీ ఇంటికి ప్యారేలాల్ వెళ్లారు.

కాగా, ఈ సమాచారం తెలుసుకున్న ప్యారేలాల్ భార్య, అతడి కుమారుడు, కుమార్తె ఆ ఇంటికి చేరుకున్నారు. ఆ రెండు కుటుంబాల మధ్య వాగ్వాదం జరిగింది. ఈ నేపథ్యంలో ప్యారేలాల్ కుటుంబ సభ్యులు గార్గీపై దాడి చేశారు. ఆమె జుట్టుపట్టుకుని ఈడ్చి కొట్టారు. అక్కడున్న టేబుల్‌తో బాదారు. జోక్యం చేసుకోబోయిన గార్గీ కుమార్తె కూడా దాడి చేశారు.

మరోవైపు గార్గీ కుమార్తె సమాచారంతో పోలీసులు ఆ ఇంటికి చేరుకున్నారు. దాడిలో గాయపడిన ఆమెను ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ఎస్పీ నాయకురాలు గార్గీ ఫిర్యాదుపై పోలీసులు స్పందించారు. ఆమెపై దాడి చేసిన ప్యారేలాల్ కుటుంబానికి చెందిన ఐదుగురిపై కేసు నమోదు చేశారు. ఆధారాల కోసం గార్గీ ఇంట్లోని సీసీటీవీ ఫుటేజ్‌ను పోలీసులు పరిశీలిస్తున్నారు. ఈ వీడియో క్లిప్ సోషల్ మీడియాలో వైరల్ అయ్యింది.

# మృతుని కుటుంబానికి గ్రామస్తులు చేయుత



**మోత్కూరు, మే 30 (వార్త వేదిక సూర్య):** మండలంలోని పాలడుగు గ్రామానికి చెందిన ఎడ్ల శేఖర్ ఇటీవల ఆకాల మృతి చెందారు. నిరుపేద కుటుంబానికి చెందిన శేఖర్ కుటుంబానికి పాలడుగు వాట్సప్ గ్రూప్ ద్వారా గ్రామస్తులు 39,416 రూపాయలను ఆ గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా మృతుని అంతటి భగవంతు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# జితేందర్ రెడ్డికి ఆత్మీయ సన్మానం



**మోత్కూరు, మే 30 (వార్త వేదిక సూర్య):** ఇటీవల బీజేపీ కార్యవర్గ సభ్యులుగా నియమితులైన ఏనుగు జితేందర్ రెడ్డిని శనివారం మండల బీజేపీ నాయకులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జితేందర్ రెడ్డి దాదాపు మూడు దశాబ్దాల నుంచి. పార్టీలో చురుకైన పాత్ర పోషిస్తున్నారని పేర్కొన్నారు ఆయన నాయకత్వంలో భాజాపా జిల్లాలో బలోపేతానికి కానున్నదని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా నాయకులు గౌరు శ్రీనివాస్, పోచం సోమయ్య, మండల అధ్యక్షుడు గుదే మధుసూదన్ యాదవ్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షుడు భీమిడి తిరుమల రెడ్డి, పనకబండ ఉపసర్పంచ్ రాధారపు మల్లేష్, మండల ఉపాధ్యక్షుడు గుంటి సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# పల్లెర్లలో బేటి బచావో బేటి పడావో ప్రచార కార్యక్రమం



**ఆత్మకూరు(ఎం), మే 30, (వార్త వేదిక సూర్య):** ఆత్మకూరు(ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో బేటి బచావో బేటి పడావో ప్రచార కార్యక్రమం జిల్లా కలెక్టర్,జిల్లా శిశు సంక్షేమ మహిళా సాధికారిక కేంద్రం సంయుక్త నిర్వహణ లో తెలంగాణ సాంస్కృత సారథి కళాకారుల చేత బాలల బాలికల రక్షణ విద్య వ్యాప్తి ప్రత్యేక అవగాహన సభ కార్యక్రమం గ్రామ పంచాయతీ వద్ద నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పల్లెర్ల సర్పంచ్ తండా మంజుల నరసింహ గౌడ్,వార్డ్ మెంబర్ సభ్యులు,అంగన్వాడి టీచర్ మేడి మాధవి కళాకారుల లీడర్ ఎర్రచరణ్ రాజ్ శంకర్ కృష్ణ కిట్టు పరంజ్యోతి ,గ్రామ ప్రజలు పాల్గొని విజయవంతం చేశారు.

# మహేశ్వరం మండల కేంద్రంలో క్రికెట్ గ్రౌండ్ ఏర్పాటు చెయ్యాలి

**- మంత్రి శ్రీహరి ముదిరాజ్ కి వినతి పత్రం అందించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు**



**మహేశ్వరం మే 30 వార్త వేదిక సూర్య :** తెలంగాణ రాష్ట్ర పశుసంవర్ధక క్రీడలు యువజన సర్వీసులు మరియు మత్స్య సంస్థ శాఖ మాత్యులు వాకిడి శ్రీహరి ముదిరాజ్,కి మహేశ్వరం నియోజకవర్గ కేంద్రంలో క్రికెట్ గ్రౌండ్ నూతన నిర్మాణం చేయవలసిందిగా వినతి పత్రం సమర్పించిన తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కాకి ఈశ్వర్ ముదిరాజ్, కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ అధ్యక్షులు బంగారుగల్ల లాజర్, మహేశ్వరం ముస్లిం వెల్ఫేర్ సొసైటీ మండల అధ్యక్షులు కాంగ్రెస్ పార్టీ మహేశ్వరం పట్టణ శాఖ ప్రధాన కార్యదర్శి షేక్ హాజీ బాబా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు 11 వ వార్డ్ ఇన్చార్జ్ గదగూటి జంగయ్య ముదిరాజ్, మహేశ్వరం గ్రామ 10 వ వార్డు ఇంచార్జ్ కాకి మల్లేష్ ముదిరాజ్, నాయకులు మోత యాదయ్య, గగనం ఆంజనేయులు తదితరులు వినతి పత్రం సమర్పించారు,

# రైతులు పండించిన ప్రతి గింజను కొనుగోలు చేయాలి

**- బిజెపి నాయకుల డిమాండ్**



**యాదగిరిగుట్ట మే 30 ( వార్త వేదిక సూర్య ):** భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు కర్రె ప్రవీణ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించడం జరిగింది, దీనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వేముల అశోక్ హాజరయ్యారు. ఈ సందర్భం గా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో పాలన గాడి తప్పిపోయింది, రైతులను పట్టించుకునే నాధుడు లేదు, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాటలు హాస్యాస్పదంగా ఉన్నాయి. బిజెపి ఎంపీలు, ఎమ్మెల్యేలు పర్యటన చేసేంతవరకు కూడా వడ్లను కొనే పరిస్థితి ఈ రాష్ట్రంలో లేదు, ఎక్కడ కుప్పలు అక్కడే ఉన్నాయి. అన్నదాతలు హరిగోస పడుతున్నారు, లారీలలో కనీసం వడ్లు తరలించే పరిస్థితి కూడా లేదు, రైతులను హేళన చేసి అవమా నిస్తున్నారు. ఈ రాష్ట్రంలో మంత్రులు, ఎమ్మెల్యేలు ఇంస్టాగ్రామ్ లో రీల్స్ కే పరిమితం అవుతున్నారు. వరంగల్ డిక్లరేషన్ ఎక్కడ పోయిందని ఎద్దేవా చేశారు. ఎంతమంది రైతులకు రుణమాఫీ చేశారు, ఎంత మంది కౌలు రైతులకు డబ్బులు ఇచ్చారు....? ఇంత దరిద్రమైన ప్రభుత్వాన్ని ఎన్నడూ చూడలేదు, కమిషన్ కక్కుర్తిలో ఉన్న ఆసక్తి, ప్రజా పాలన పైన లేదు, కేంద్ర ప్రభుత్వమే అన్ని ఇస్తున్న కూడా కనీసం వాటిని ఎలా వినియోగిం చుకోవాలో తెలియని దద్దమ్మలు ఈ రాష్ట్రంలో ఉన్నారు.

తక్షణమే ప్రభుత్వం ఒక్క గింజ లేకుండా వడ్లు కొనాలని డిమాండ్ చేశారు. ఇట్టి కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు అశోక్ గౌడ్, మండల అధ్యక్షులు గుంటుపల్లి మహేశ్వరి, జిల్లా ప్రధాన కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కొప్పుల యాదిరెడ్డి, స్టేట్ కౌన్సిల్ మెంబర్ రచ్చ శ్రీనివాస్ , మండల కౌన్సిల్ మెంబర్ మహేష్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గోపగాని ప్రసాద్ , పట్టణ కార్యదర్శి దొమ్మట ప్రభాకర్ , ఆవుల సత్యనారాయణ, ఆలేటి కర్ణ , పలువుల సురేష్ , దాచేపల్లి రాజు , లెంకల పల్లి శ్రీనివాస్ , బోనగిరి శ్యాంసుందర్, బందార పు మల్లేష్ , ఆరుట్ల స్వాతి , నంగునూరి బాల రాజు, దొమ్మాట నరేష్, మిరియాల కృష్ణ ,దొంత భరత్ ,బండి మహేష్ , జోగు మహేష్ , గౌటి పోచయ్య, గోపాల అంజలి , పంజాల గోవర్ధన్, కూరెళ్ల బాల చారి , ఆకుల దేవేందర్, అజ్మీరా కిషన్ నాయక్ , సుదగాని శివ, లక్ష్మయ్య , రాపోలు నవీన్ , కాలూరి విజయ్ , తదితరులు పాల్గొన్నారు.

# వికలాంగుల చట్టాలను మార్చాలనే కేంద్ర ప్రభుత్వ విధానాలను తిప్పికోడతాం

**- పెన్షన్స్ లో కేంద్ర ప్రభుత్వం వాటా 5000 లకు పెంచాలి**

**- కార్పొరేట్, మతోన్మాద విధానాలకు వ్యతిరేకంగా దేశ వ్యాప్త ఉద్యమం**

**- పెట్టుబడిదారుల మీద ఉన్న ప్రేమ పేదలపై ఎందుకు లేదు?**

**- కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశ వ్యాప్త ప్రచారోద్యమం**

**- ఎన్ పి ఆర్ డి జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నంబు రాజన్**



**యాదగిరిగుట్ట మే 30 ( వార్త వేదిక సూర్య ) :** వికలాంగుల హక్కుల జాతీయ వేదిక తెలంగాణ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో యాదగిరిగుట్టలో జరుగుతున్న శిక్షణ తరగతుల సందర్భంగా నంభు రాజన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం, దేశంలో హిందుత్వ మతోన్మాద విధానాలను అమలు చేస్తుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం పేదల కోసం కాకుండా సంపన్నుల కోసం పని చేస్తుందని అన్నారు. ప్రజల సంపద పెట్టుబడిదారులకు కట్టబెట్టే హక్కు కేంద్ర ప్రభుత్వానికి ఎక్కడిదని అన్నారు. దేశ సార్వభౌమాదికారాన్ని అమెరికా సామ్రాజ్యవాధులకు కట్టబెడుతూ దేశ భక్తి గురించి మాట్లాడుతున్నారని అన్నారు. ఆయిల్ ఉత్పత్తులపై ఎందుకు పన్నులు విధించడం లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం వికలాంగుల కోసం ఉన్న అనేక చట్టాలను రద్దు చేయడంతో పాటు సవరణలు చేస్తుందని అన్నారు. నిధులు కేటాయించకుండా అందరికి యు డి ఐ డి కార్డ్స్ ఇవ్వడం ఎలా సాధ్యం అవుతుందని అన్నారు. దేశ వ్యాప్తంగా 15 లక్షల దరకాస్తులు పెండింగ్లో ఉన్నాయని అన్నారు. వికలాంగులకు సహాయ పరికరాల పంపిణి కోసం ఉన్న పథకానికి నిధులు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ప్రతి వికలాంగునికి అంత్యోదయ రేషన్ కార్డ్స్ జారీ చేయాలని డిమాండ్ చేశారు. పెన్షన్లలో కేంద్ర ప్రభుత్వం వాటా 300 రూపాయలే ఉందని, పెరుగుతున్న ధరల వలన 300 రూపాయలతో వికలాంగుల కుటుంబాలు ఎలా బ్రతుకుతాయని అన్నారు. వైకల్య ధ్రువీకరణ పత్రాల జారీ కోసం నిబంధనలు ఎందుకు కఠిన తరం చేశారని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు వికలాంగుల పాలిట శాపంగా మారాయని అన్నారు. 2016 వికలాంగుల హక్కుల పరిరక్షణ చట్టం అమల్లోకి వచ్చి 10 ఎండ్లు అవుతున్న, చట్టాన్ని అమలు చేయడంలో ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని అన్నారు. సామూహిక ప్రాంతాలను అవరోధ రహితంగా మార్చాలని ప్రవేశ పెట్టిన పథకం అమలులో ప్రభుత్వం విఫలం చెందిందని అన్నారు. చట్టంలో పేర్కొన్న ఉచిత విద్యా, రిజర్వేషన్స్ అమలు కావడం లేదని అన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాల్లో వికలాంగులకు ఎందుకు రిజర్వేషన్ అమలు చేయడం లేదని అన్నారు. వికలాంగుల విద్యా, పునరావాసం కోసం ఉన్న నేషనల్ ఇనిస్ట్యూట్ ను రద్దు చేయడానికి కేంద్రం కుట్రలు చేస్తుందని అన్నారు. ఉపాధి హామీ పథకాన్ని నిర్వీర్యం చేసి వి బి జి రామ్ జి చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. ఇది గ్రామీణ పేదలపై తీవ్ర ప్రభావం పడుతుందని అన్నారు. 2013 లో నరేగా పథకంలో వికలాంగులు తేలిక పాటి పనులు చేయాలని నిర్ణయం చేసిందని కొత్త చట్టంతో వికలాంగులకు తీవ్ర నష్టం జరిగితుందని అన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలపై దేశ వ్యాప్తంగా ప్రచారోధ్యమం నిర్వహిస్తున్నామని తెలిపారు. ఎన్ పి ఆర్ డి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యం అడివయ్య మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ ఎన్నికల్లో వికలాంగులకు ఇచ్చిన హామీలను అమలు చేయకుండా కాలయాపన చేస్తుందని అన్నారు. పెన్షన్ పెంచకుండా ఉన్న పెన్షన్స్ తీసివేస్తున్నారని అన్నారు. ముఖ్యమంత్రి మాటలు తప్ప చేతలు లేవని అన్నారు. సహాయ పరికరాల పంపిణి చేయడంలో కాలయాపన ఎందుకు చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న వికలాంగుల బ్యాక్ లాగ్ పోస్టులను గుర్తించి, ప్రత్యేక నోటిఫికేషన్ ద్వారా భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ప్రయివేట్ రంగంలో రిజర్వేషన్ సాధన కోసం పోరాటాలు చేస్తామని అన్నారు.

ప్రయివేట్ విద్యా సంస్థల్లో వికలాంగులకు, వారి పిల్లలకు 5 శాతం సీట్స్ ఉచితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. పెన్షన్ పెంపు, ఉచిత బస్ పాస్ సాధన కోసం ఉద్యమానికి వికలాంగులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర కోశాధికారి ఆర్ వెంకటేష్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వి ఉపేందర్, సహాయ కార్యదర్శి జె రాజు, భువనగిరి జిల్లా అధ్యక్షులు సురుపంగ ప్రకాష్, కోశాధికారి లలిత, వివిధ జిల్లాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంచిన పెట్రోల్, డీజిల్, సిజిఎస్ గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉసంహరించుకోవాలి

**- జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు**



**మోత్కూరు, మే 30 ( వార్త వేదిక సూర్య):** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, సిజిఎస్ గ్యాస్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించు కోవాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం మోత్కూరు పట్టణ కేంద్రంలో "ప్రపంచ యుద్ధం - పెరుగుతున్న నిత్యావసర ధరలు - మధ్యతరగతి ప్రజల వెతలు"లి అనే అంశం పై సెమినార్ పై మండల కార్యదర్శి గుండు వెంకటనర్సు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన పాల్గొని మాట్లాడుతూ ఇప్పటికే పశ్చిమాషియాలో తలెత్తిన యుద్ధం మూలంగా నిత్యవసర వస్తువుల ధరలు పెరిగి, పేద మధ్యతరగతి ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు పెట్రోల్ పై లీటరుకు రూ 3.14 పైసలు, డీజిల్ పై లీటరుకు రూ 3.11 పైసలు, సిజిఎస్ గ్యాస్ పై లీటరుకు 2 రూపాయలు పెంచడమే కాకుండా 8 రోజుల వ్యవదిలోనే నాలుగు సార్లు సగటున లీటరకు 90 పైసల చొప్పున పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం సమంజసం కాదని అన్నారు. కార్పొరేట్ శక్తుల ప్రయోజనాల కోసమే మోడీ ప్రభుత్వం ప్రజలపై పెట్రోల్, డీజిల్ భారం మోపిందన్నారు. గత కొన్ని రోజులుగా పెట్రోల్, డీజిల్ ధరలు పెరుగుతాయని ఆందోళన చెందుతున్న ప్రజలకు పెంచబోమని గొప్పలు చెప్పిన కేంద్ర ప్రభుత్వం, 5 రాష్ట్రాల ఎన్నికల తర్వాత ప్రజలపై బారాలు మోపడం దేశ ప్రజలను దగా చేయడమేనని విమర్శించారు. ఈ ధరల పెంపు రవాణా, వ్యవసాయ రంగాలతో పాటు అన్ని రంగాలపై ప్రభావం చూపే ప్రమాదం ఉందని, అన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ ధరల పెంపును వెంటనే ఉపసంహరించుకోవాలని, లేకుంటే సిపిఎం పక్షాన పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి, మండల కమిటీ సభ్యులు దడిపల్లి ప్రభాకర్, కురిమేటి యాదయ్య, పానుగుల రమేష్, మెతుకు అంజయ్య, పిట్టల చంద్రయ్య,ఎస్ కే ఖాజాపాషా,ఎస్ కే.అబ్బాస్ అలీ తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీడీఓ కార్యాలయంలో బదిలీలు, పదోన్నతుల, వీడ్కోలు సభ





**మహేశ్వరం మే 30 వార్త వేదిక సూర్య :** డిప్యూటీ సీఈవోగా పదోన్నతి పొంది బదిలీపై వెళ్తున్న మాజీ ఎంపీడీఓ శైలజారెడ్డి, నూతనంగా మహేశ్వరం ఎంపీడీఓగా బాధ్యతలు చేపట్టిన ఎన్. శారదమ్మ, బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ జి. అమృతతో పాటు వివిధ మండలాలకు బదిలీ అయిన పంచాయతీ కార్యదర్శుల సన్మాన కార్యక్రమం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు, సిబ్బంది పదోన్నతి, బదిలీల ద్వారా కొత్త బాధ్యతలు స్వీకరిస్తున్న వారిని అభినందించి శుభాకాంక్షలు తెలిపారు. విధి నిర్వహణలో శైలజారెడ్డి అందించిన సేవలను కొనియాడుతూ పలువురు మాట్లాడారు. నూతన ఎంపీడీఓ శారదమ్మకు పుష్పగుచ్ఛాలు అందజేసి స్వాగతం పలికారు. అలాగే బదిలీపై వెళ్తున్న సీనియర్ అసిస్టెంట్ అశోక్, జూనియర్ అసిస్టెంట్ అమృత, పంచాయతీ కార్యదర్శులను ఘనంగా సన్మానించి జ్ఞాపికలు అందజేశారు. వారు తమ కొత్త స్థానాల్లో కూడా ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఆకాంక్షించారు. కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

యాదాద్రి భువనగిరి
సంపుటి : 2 సంచిక : 11
వార్త వేదిక సూర్య
యాదాద్రి భువనగిరి
ఆదివారం,
మే 31, 2026

# దాసి రెడ్డి గూడెం గ్రామంలో అంగన్వాడి బడిబాట




**వలిగొండ: మే 30 (వార్తావేదిక సూర్య ):** వలిగొండ మండలం దాసిరెడ్డిగూడెం గ్రామంలో శనివారం అంగన్వా డి ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రాపోలు సునీత మాట్లాడుతూ ఐదేళ్లలోపు చిన్నారులను అంగన్వాడి పాఠశాలకు పంపించాలని చిన్నారుల తల్లిదండ్రులను కోరారు అమ్మ మాట అంగన్వాడి బాట ఫ్లెక్సీ ని చేతబట్టుకుని గ్రామంలో చిన్నారులు, తల్లులు ర్యాలీ నిర్వహించా రు. అర్హులైన చిన్నారులు అందర్నీ తప్పకుండా అంగన్వాడి కేంద్రానికి పంపించాలని అంగన్వాడి ద్వారా అందిస్తున్న పౌష్టికాహారాన్ని సద్వినియోగం చేసుకోవాలని టీచర్ సునీత కోరారు. ఈ కార్యక్రమంలో రాములమ్మ, దివ్య, ప్రసన్న, పద్మ, చిన్నారులు పాల్గొన్నారు.

# పెండింగ్ సర్పంచుల బిల్లుల కోసం జూన్ 1 సీఎం కార్యాలయం ముట్టడి



**మోత్కూరు, మే 30 (వార్తా వేదిక సూర్య ):** మాజీ సర్పంచులకు పెండింగ్ లో బిల్లులను వెంటనే చెల్లించాలని డిమాండ్ చేస్తూ జూన్ 1న ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడిస్తున్నట్లు సర్పంచ్ సంఘం జాయింట్ యాక్షన్ కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాంపాక నాగయ్య తెలిపారు. శనివారం ఆయన మోత్కూరు లో విలేకరులతో మాట్లాడుతూ 2019 బి2024 వరకు తాము సర్పంచులుగా పని చేశామని, గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా అప్పులు చేసి అభివృద్ధి చేశామన్నారు. ఈ బిల్లులు విడుదల చేయాలని అనేక ధర్నాలు , ఎమ్మెల్యే నుంచి మంత్రులు దాకా వినతులు ఇచ్చినప్పటికీ ప్రభుత్వ స్పందించడం లేదని పేర్కొన్నారు. ఈ నిధుల విడుదలపై తాము జూన్ 1 చేపట్టే సీఎం కార్యాలయం ముట్టడికి మాజీ సర్పంచులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

# మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా జినుకల ప్రభాకర్



**మోత్కూరు: మే 30 (వార్త వేదిక సూర్య):** మండలం దాచారం గ్రామ మత్స్య పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులుగా 5వ,సారి ఏకగ్రీవంగా జినుకల ప్రభాకర్ ఎన్నికైనట్లు ఎన్నికల నిర్వహణ అధికారి కోపరేటివ్ ఇన్స్పెక్టర్ తరుణ్ శనివారం ప్రకటించారు. ఉపాధ్యక్షులుగా సాధుల అంజయ్య,కార్యదర్శిగా జినుకల కిష్టయ్య, డైరెక్టర్లుగా సాదుల రాములు, జినుకల భిక్షం, జినుకల సత్తయ్య, ఇట్టబోయిన రామ్మూర్తి, గన్నెబోయిన రాజశేఖర్, మాటూరి నర్సయ్యలను ఎన్నుకున్నారు. ఏకగ్రీవంగా అధ్యక్షులుగా ఎన్నికైన జినుకల ప్రభాకర్ గతంలో ఉమ్మడి నల్గొండ జిల్లా రాష్ట్ర డైరెక్టర్ గా పనిచేస్తూ సంఘ బలోపేతానికి ఎంతగానో కృషి చేశారు. ఆయన సేవలను గుర్తించి 5వ సారి తిరిగి ఏకగ్రీవంగా అధ్యక్షునిగా మత్స్య కార్మికులు ఆయనకే పట్టం కట్టారు. ఈ సందర్భంగా నూతన ఎన్నికైన అధ్యక్షులు జినుకల ప్రభాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఐదుసార్లు ఏకగ్రీవంగా తనను ఎన్నుకున్నందుకు సంఘం బలోపేతానికి అహర్నిశలు కృషి చేస్తానని,ఎల్లవేళలా సంఘం అభివృద్ధి దిశగా కృషి చేస్తానని పేర్కొన్నారు.. అనంతరం నూతనంగా ఎన్నికైన అధ్యక్షులు జినుకల ప్రభాకర్ ను సభ్యులు పూలమాలలు శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.






# రైతుల భవిష్యత్తుకు భరోసా కావాలి

**- ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి**

**- ఎకరాకు కోటి రూపాయల నష్టపరిహారం డిమాండ్**

**మహేశ్వరం మే 30 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలంలో ఎండోమెంట్ భూములు కోల్పోతున్న రైతులకు ప్రభుత్వం ప్రకటించిన రూ. 30 లక్షల నష్టపరిహారం ఏమాత్రం సరిపోదని, రైతులకు నిజమైన న్యాయం చేయాలంటే ఎకరాకు కనీసం రూ. 1 కోటి చొప్పున నష్టపరిహారం అందించాలని మాజీ మంత్రి మహేశ్వరం ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి డిమాండ్ చేశారు,రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌ను కలిసి రైతుల తరఫున వినతిపత్రాన్ని సమర్పించిన అనంతరం ఆమె మాట్లాడుతూ, ప్రస్తుతం ఆ ప్రాంతంలో భూముల మార్కెట్ విలువను పరిగణనలోకి తీసుకుంటే ప్రభుత్వం ప్రకటించిన పరిహారం రైతుల భవిష్యత్తుకు ఏమాత్రం భరోసా కల్పించదన్నారు, తరతరాలుగా సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్న రైతులు భూములు కోల్పోతున్న నేపథ్యంలో వారికి సరైన నష్టపరిహారం అందించడం ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. అదేవిధంగా రావిర్యాల వాక్ బోర్డు భూముల విషయంలో కూడా ఆందోళన వ్యక్తం చేసిన సబితా ఇంద్రారెడ్డి, ఎన్నో సంవత్సరాలుగా పొజిషన్‌లో ఉండి సాగు చేస్తున్న రైతులను పక్కనబెట్టి, కొందరు గుర్తు తెలియని వ్యక్తులు కోర్టు ఉత్తర్వుల పేరుతో భూములపై హక్కులు సాధించేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు, రైతులను బెదిరించి భూములను స్వాధీనం చేసుకునే ప్రయత్నాలపై సమగ్ర విచారణ జరిపి, నిజమైన రైతుల హక్కులను కాపాడాలని జిల్లా కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు,గతంలో ఫార్మాసిటీ కోసం సేకరించిన 14 వేల ఎకరాల భూములకు బదులుగా రైతులకు ఎకరానికి ఒక గుంట చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని నిర్ణయం తీసుకున్న ప్పటికీ, ఇప్పటికీ అనేక మంది రైతులకు పూర్తి స్థాయిలో పొజిషన్ ఇవ్వలేదని ఆమె పేర్కొన్నారు, కొంతమందికి మాత్రమే పొజిషన్ ఇచ్చి మిగిలిన రైతులను నిరీక్షింపజేయ డం సరికాదని అర్హులైన ప్రతి రైతుకు వెంటనే ఇళ్ల స్థలాల పొజిషన్ కల్పించాలని డిమాండ్ చేశారు,బేగర్‌కంచ వివిధ గ్రామాల రైతులకు కూడా ఎకరానికి ఒక గుంట చొప్పున ఇళ్ల స్థలాలు కేటాయించాలని కోరిన ఆమె, భూసేక రణ జరుగుతున్న ప్రాంతాల్లో గ్రామాల భవిష్యత్ అవసరాలను దృష్టిలో ఉంచుకుని శ్మశానవాటికలు కమ్యూనిటీ హాల్ , క్రీడా మైదానాలు వంటి ప్రజా అవసరాల కోసం



కనీసం 10 నుంచి 20 ఎకరాల భూమిని గ్రామాలకు కేటాయించాలని విజ్ఞప్తి చేశారు,అభివృద్ధి పేరుతో భూములు సేకరిస్తే రైతులకు తగిననష్టపరిహారం ఇళ్ల స్థలాల హక్కులు కల్పించడంతో పాటు గ్రామాల భవిష్యత్ అవసరాలను కూడా ప్రభుత్వం దృష్టిలో పెట్టుకుని నిర్ణయాలు తీసుకోవాలని ఆమె సూచించారు,రైతుల భూములు కోల్పోతే కేవలం పరిహారం ఇవ్వడం సరిపోదు వారి కుటుంబాల భవిష్యత్తుకు భరోసా కల్పించే విధంగా న్యాయం జరగాలి రైతుల హక్కుల పరిరక్షణ కోసం చివరి వరకు పోరాడుతాం అని సబితా ఇంద్రారెడ్డి స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో కందుకూరు మండలానికి చెందిన నాయకులు ప్రజా ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# కంకర పోశారు రోడ్డు వేయడం మరిచారు

**- మూడు సంవత్సరాలు గడుస్తున్న పట్టించుకోని అధికారులు**

**- దావత్ గూడ ఉపసర్పంచ్ తేజా నాయక్**

**మహేశ్వరం మే 30 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం నియోజకవర్గం కందుకూరు మండలం దావత్ కూడా గ్రామం లో రోడ్ వెండింగ్ పనులు నిలిచిపోవడంతో గ్రామస్తుల ఇబ్బందులు పడుతున్నారు రంగారెడ్డి జిల్లా కందుకూర్ మండల్ దావూద్ గూడా గ్రామం నుంచి పులిమామిడి వెళ్ళే రోడ్డు వర్క్ ఆగిపోయి ఇప్పటికి 2 సంవత్సరాలు అవుతున్న పట్టించుకునే నాధుడే కరువయ్యారు ప్రభుత్వం మంజూరు చేసిన రోడ్ వెండింగ్ పనులు కాంట్రాక్టర్ నిర్లక్ష్య ధోరణి కారణంగా మధ్యలోనే నిలిచిపోయాయి.



పనులు పూర్తికాకపోవడంతో గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. రోడ్ల సరిగా లేకపోవడం వల్ల ప్రజలు రాకపోకలకు ఇబ్బంది పడుతున్నారు. ముఖ్యంగా విద్యార్థులు, వృద్ధులు, రైతులు,తీవ్ర సమస్యలు ఎదుర్కొంటున్నారు. వర్షాకాలంలో బురద, నీటి నిల్వల కారణంగా గ్రామంలో సమస్యలు కూడా పెరుగుతున్నాయి. ప్రభుత్వం నిధులు మంజూరు,చేసినప్పటికీ కాంట్రాక్టర్ పనులను నిర్లక్ష్యంగా వదిలేయడం బాధాకరం. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి పనులను త్వరితగతిన పూర్తి చేయించేలా చర్యలు తీసుకోవాలని గ్రామస్తుల తరపున విజ్ఞప్తి చేస్తున్నాము. గ్రామ అభివృద్ధి పనులు ఆలస్యం కాకుండా అధికారులు ప్రత్యేక దృష్టి పెట్టి ప్రజల సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నాము. ఆర్ తేజ నాయక్, దావూద్ గూడ ఉపసర్పంచ్



# శ్రీకంఠ మహేశ్వర స్వామి జలాభిషేకం బోనాలు

**- జలబిందెలతో బోనాలతో**

**గౌడ కులస్తుల ప్రదర్శన**

**మోత్కూరు మే 30 (వార్త వేదిక సూర్య):** మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని బిక్కేరు వాగు గుంటి వెంట ఉన్న శ్రీ కంఠ మహేశ్వర స్వామి కల్యాణ మహోత్సవ వేడుకల్లో భాగంగా శనివారం ఉదయం గౌడ కులస్తులు జలాభిషేకం ,సాయంత్రం మహిళలతో బోనాలతో పెద్దఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కేంద్రం నుండి డప్పుచప్పుళ్లతో జలబిందెలు పురుషులు నెత్తిన పెట్టుకొని ప్రదర్శన గా బిక్కేరు ఒడ్డున ఉన్న ఆలయానికి తరలివెళ్లారు. ఆలయం చుట్టూ గౌడ కులస్తులు జలబిందెలతో ప్రదక్షిణ చేశారు. అనంతరం జెట్టి పూజారులు నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్నారు.

ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బుర్ర శ్రీనివాస్ గౌడ్, అధ్యక్షుడు ,ఆకుల శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శి బుర్ర సందీప్ ఉపాధ్యక్షులు ,బుర్ర కృష్ణ, రాములు,యాదయ్య, గనగాని చంద్రయ్య, నాయకులు బుర్ర సత్తయ్య, బుర్రరమేష్,బుర్ర పెద్ద నర్సయ్య, ,బుర్రరవి బుర్ర పెద్ద వెంకన్న, బుర్ర మధు, ధబ్బేటి సోంబాబు గౌడ్ కారుపోతుల



శ్రీనివాస్, బీసు సోమయ్య, శ్రీను బీసు ,భాస్కర్ బుర్ర చిన్న నర్సయ్య , బుర్ర చిన్న వెంకన్న, బుర్ర రమేష్ కానుగు రాజు , బుర్ర నర్సయ్య, కానుగు నరేశ్ బుర్ర చింటూ తదితరులు పాల్గొన్నారు.

# మహేశ్వరం పోలీస్‌స్టేషన్‌ని సందర్శించిన సీపీ తరుణ్ జోషి



**మహేశ్వరం మే 30 వార్త వేదిక సూర్య :** మహేశ్వరం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌ను ఫ్యూచర్ సిటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ తరుణ్ జోషి శనివారం పోలీస్ స్టేషన్ ని సందర్శించారు. ఈ సందర్భంగా స్టేషన్ పరిసరాలను పరిశీలించిన ఆయన, పోలీస్‌స్టేషన్‌లో నమోదవుతున్న వివిధ కేసుల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. సీపీ వెంట ఫ్యూచర్ సిటీ డీసీపీ నారాయణ రెడ్డి, మహేశ్వరం ఎస్‌హెచ్‌వో, సీఐ రాఘవేందర్ రెడ్డి పాల్గొన్నారు. స్టేషన్‌లో నిర్వహిస్తున్న రికార్డులు, కేసుల దర్యాప్తు పురోగతి, పెండింగ్ కేసుల స్థితిగతులు, ప్రజలకు అందిస్తున్న సేవలపై సీపీ సమీక్ష నిర్వహించారు. కేసుల దర్యాప్తులో వేగం పెంచి, బాధితులకు సత్వర న్యాయం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ప్రజల నుంచి వచ్చే ఫిర్యాదులను సకాలంలో స్వీకరించి, వాటిని పారదర్శకంగా పరిష్కరించాలని, పోలీస్‌స్టేషన్‌కు వచ్చే ప్రతి ఒక్కరితో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సిబ్బందికి సూచించారు. నేరాల నియంత్రణతో పాటు శాంతిభద్రతల పరిరక్షణకు మరింత కృషి చేయాలని ఆదేశించారు. పోలీస్‌స్టేషన్‌లో నమోదవుతున్న కేసులను ఎప్పటికప్పుడు సమీక్షించి, దర్యాప్తును త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు న్యాయం చేయడమే ప్రధాన లక్ష్యంగా పనిచేయాలని సీపీ తరుణ్ జోషి పేర్కొన్నారు. ఈ తనిఖీల సందర్భంగా పోలీస్‌స్టేషన్ పనితీరుపై సంతృప్తి వ్యక్తం చేసిన ఆయన, ప్రజల విశ్వాసాన్ని మరింత పెంచే విధంగా సేవలు అందించాలని సూచించారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎస్సైలు ప్రసాద్,రాఘవేందర్, ధనుంజయ్, కానిస్టేబుల్స్ సిబ్బంది పాల్గొన్నారు.






Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**, and **Printed at SURYA DIGITAL PRINTERS**, H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252., and Published at H.No. 1-32, Markondeya Nagar, Choutuppal Municipality, Yadadri-Bhuvanagiri District, Telangana State-508252. **Editor: POLOJU SRINIVASA CHARY. PRGI.NO:- TGTEL/25/A0305,** Cell:9985389183. **EmailId:vaarthavedhikasurya2025@gmail.com**